ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Districts

సంపుటి - 03 సంచిక -87 పేజీలు - 8 వెల - 03/- గురువారం 16 జులై 2026

# నదుల అనుసంధానంతోనే కరువు నివారణ



**పవిత్ర సంగమం వద్ద కృష్ణమ్మకు సీఎం చంద్రబాబు జలహారతి**

- పెన్నా- వంశధార నదుల అనుసంధానం లక్ష్యం
- పట్టిసీమతో గోదావరి తరలింపు చేపట్టి చూపాం
- కెఎల్ రావు దార్శనికత వల్లనే అనేక ప్రాజెక్టుల నిర్మాణం
- గంగా-కావేరి నదుల అనుసంధానం చేస్తే తిరుగుండదు
- కృష్ణా-గోదావరి పవిత్ర సంగమం వద్ద జలహారతి
- మార్చి 2027 నాటికి పోలవరం జాతికి అంకితం : చంద్రబాబు



**విజయవాడ,జూలై 15 రిపబ్లిక్ న్యూస్ :**
నదుల అనుసంధానం పూర్తి చేస్తే.. రాష్ట్రానికి కరవు ఉండదని స్పష్టం ముఖ్యమంత్రి చంద్రబాబు చేశారు. పెన్నా-వంశధార నదుల అనుసంధానం చేయాలనేది లక్ష్యమని పేర్కొన్నారు. . వచ్చే మూడేళ్లలో రూ.35వేల కోట్లు ఖర్చు చేసి.. 36 ప్రాజెక్టులు పూర్తి చేస్తామని సీఎం తెలిపారు. గంగా-కావేరి నదుల అనుసంధానం చేయగలిగితే దేశానికి తిరుగుండదన్నారు. **మిగతా 2లో...**



# మీకు నేనున్నా

- భీమవరంలో ఆక్వా రైతులతో జగన్ ముఖాముఖి
- చంద్రబాబు సానుభూతిపరులు
- సిండికేట్‌గా ఏర్పడి రైతులను దోచుకుంటున్నారు: జగన్
- ఫీడ్, సీడ్ రేట్లను చంద్రబాబు మనుషులే ఫైనల్ చేస్తారని విమర్శ
- చంద్రబాబు ప్రతి అడుగు మోసమేనని మండిపాటు

**భీమవరం జూలై 15 రిపబ్లిక్ న్యూస్ :**
రాష్ట్రంలో ఆక్వా రంగం సమస్యల సుడిగుండంలో ఉందని, ఆక్వా రైతులు దీనావస్థలో ఉన్నారని వైసీపీ అధినేత జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. భీమవరంలో ఆక్వా రైతులతో ముఖాముఖి సమావేశం నిర్వహించిన జగన్... ఇష్టానుసారం ఫీడ్ ధరలు పెంచుకుంటూ పోతున్నారని ఆరోపించారు. ధరల పెరుగుదలకు హేతుబద్ధత ఉండాలని, **మిగతా 2లో...**



# పోక్సో చట్టాన్ని కఠినంగా అమలు చేయాలి

- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లేఖ
- షాబాద్ ఘటనపై రేవంత్ రెడ్డికి పవన్ కల్యాణ్ లేఖ
- పోక్సో కేసు నిందితుడు ఆరుగురిని హత్య చేసిన వైనం
- పోలీసుల వైఫల్యం వల్లే ఈ ఘోరం జరిగిందని పవన్ ఆరోపణ
- బాధితులకు రక్షణ కల్పించడంలో విఫలమయ్యారని విమర్శ

**హైదరాబాద్ జూలై 15 రిపబ్లిక్ న్యూస్ :**
తెలంగాణ రాష్ట్రం షాబాద్‌లో చోటుచేసుకున్న ఘోర సామూహిక హత్యల ఘటనపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. **మిగతా 2లో...**

# పారిశ్రామికి అభివృద్ధి లక్ష్యంగా ప్రోత్సాహం

- గత ప్రభుత్వాల పాలసీలను కొనసాగిస్తున్నాం
- మా ప్రభుత్వానికి పాలసీ పెరాలసిస్ లేదు
- పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు 9 టీఎంసిల నీటికి యత్నం
- దివిటిపల్లిలో అమరరాజా బ్యాటరీ ప్రారంభించిన సిఎం రేవంత్



**మహబూబ్‌నగర్,జూలై 15 రిపబ్లిక్ న్యూస్ :**
తెలంగాణ అభివృద్ధి లక్ష్యంగా గత ప్రభుత్వాల పాలసీలను కొనసాగిస్తున్నామని, అందులో మంచివుంటే మరింత మెరుగ్గా ముందుకు సాగుతున్నామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. మా ప్రభుత్వానికి పాలసీపెరాలసిస్ లేదని అన్నారు. గత ప్రభుత్వాల పాలసీలను మరింత మెరుగుపర్చి ముందుకు తీసుకెళ్తున్నాం అని అన్నారు. 1994 నుంచి 2004వరకు చంద్రబాబునాయుడు, 2004 నుంచి 2014వరకు వైస్ రాజశేఖర్ రెడ్డి, 2014 నుంచి 2023డిసెంబర్ వరకుగత ప్రభుత్వాలు తీసుకువచ్చిన పాలసీలను మా ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందన్నారు. గతప్రభుత్వాలపాలసీల్లో ఉన్న మంచి మేం కూడా ప్రోత్సహిస్తున్నాం.. మహబూబ్ నగర్ జిల్లా దివిటిపల్లిలో అమర రాజా గిగా కారిడార్‌లో కస్టమర్ క్వాలిఫికేషన్ ప్లాంట్ తయారీ యూనిట్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. **మిగతా 2లో...**

# ఆయుష్ వైద్యానికి హబ్ గా ఆంధ్రప్రదేశ్



- ఆయుర్వేద, యునాని, నేచురోపతి కళాశాలలు,
- ఇంటిగ్రేటెడ్ ఆసుపత్రులతో ప్రాచీన వైద్యానికి పునర్ వైభవం
- 1500 ఆయుష్ డిస్పెన్సరీల ఆధునికీకరణ పనులు
- మొత్తం రూ. 414 కోట్ల వ్యయనీఔషధ మొక్కల పెంపకానికి ప్రోత్సాహం
- వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి

# భారత్ పెట్టుబడుల్లో 25శాతం ఏపీకే

- త్వరగా అనుమతులు ఇవ్వడం వల్ల పెట్టుబడుల రాక
- దాల్మియా సిమెంట్ పరిశ్రమ రెండో ప్లాంట్ విస్తరణ
- శంకుస్థాపన చేసిన మంత్రి నారా లోకేశ్
- జగన్‌ది హిట్ అండ్ రన్ పార్టీ అంటూ విమర్శలు



**కడప,జులై జూలై 15 రిపబ్లిక్ న్యూస్ :**
రాష్ట్రంలో అనుమతులు త్వరగా ఇవ్వడం వల్లే భారీగా పెట్టుబడులు వస్తున్నాయని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. భారత్‌కు వచ్చే పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వస్తున్నాయని అన్నారు. పొరుగు రాష్ట్రాలతో పోటీపడి పరిశ్రమలను తీసుకొస్తున్నామని చెప్పారు. వైఎస్ఆర్ కడప జిల్లా మైలవరం మండలం చిన్నకొమెర్లలో దాల్మియా సిమెంట్ పరిశ్రమ రెండోప్లాంట్ విస్తరణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. **2లో...**

# 'అభయ' కార్యక్రమాన్ని ప్రారంభించిన అనిత

- మహిళల భద్రత కోసం అనకాపల్లి పోలీసులు మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్న అనిత
- చట్టాలపై అందరికీ అవగాహన ఉండాలని సూచన
- బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని పిల్లలకు హితవు




### తెలంగాణ, కర్ణాటక సహా నాలుగు రాష్ట్రాల్లో

# ఎస్ఐఆర్ పొడిగింపు

- ఇంటింటి సర్వే కోసం బూత్ లెవల్ అధికారులకు అదనపు సమయం
- తెలంగాణలో ఆగస్టు 10న ముసాయిదా, అక్టోబర్ 12న తుది జాబితా
- కర్ణాటకలో ఆగస్టు 17న ముసాయిదా, అక్టోబర్ 19న తుది జాబితా విడుదల

**హైదరాబాద్ జూలై 15 రిపబ్లిక్ న్యూస్ :**
తెలంగాణతో పాటు పలు రాష్ట్రాలలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) గడువును కేంద్ర ఎన్నికల సంఘం పొడిగించింది. ఎన్యుమరేటర్లు వచ్చే నెల 3వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరిస్తారని స్పష్టం చేసింది. తెలంగాణ, పంజాబ్ రాష్ట్రాల్లో జూన్ 25న ప్రారంభమైన ఇంటింటి సర్వే గడువును ఆగస్టు 3 వరకు పొడిగించారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియను కూడా ఇదే తేదీలోగా పూర్తి చేయనున్నారు.
**మిగతా 2లో...**



# భారత్ పెట్టుబడుల్లో 25శాతం ఏపీకే




**మొదటిపేజీ తరువాయి**

దాల్మియా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, సీఈవో పునీత్ దాల్మియాతో కలిసి లోకేశ్ భూమిపూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. సిమెంట్ ఉత్పత్తి రంగంలో దాల్మియా గ్రూప్ బలమైందన్నారు. దీంతో ఎంతో మందికి ఉపాధి లభిస్తోందని చెప్పారు. వైకాపా హయాంలో ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ చాలా దెబ్బతిందన్నారు. మళ్లీ అభివృద్ధి స్థాయికి రాష్ట్రాన్ని తీసుకురావడానికి రెండేళ్లు అహర్నిశలు కష్టపడ్డామని చెప్పారు. రూ.3,100 కోట్లతో చేపడుతున్న ఈ పరిశ్రమ విస్తరణ పనులతో మరో 700 మందికి ఉపాధి లభించనుంది. ఈ సందర్భంగా మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి నారా లోకేశ్ మరోసారి విరుచుకుపడ్డారు. జగన్ కడపకు పట్టిన క్యాన్సర్ గడ్డ అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. సొంత బాబాయి వివేకానంద రెడ్డిని చంపింది జగనే అని ఆరోజు పాదయాత్రలో చెప్పానని... ఈరోజు కూడా చెబుతున్నానన్నారు. జగన్ పార్టీ.. హిట్ అండ్ రన్ పార్టీ అంటూ దుయ్యబట్టారు. 'మాజీమంత్రి కొడుకు రోడ్డు ప్రమాదం చేసి ఒకరిని చంపితే తప్పుకాదా? కొడుకు తప్పు చేస్తే ఒక కేంద్రమంత్రి వెంటనే సరెండర్ చేశారు. మీ మాజీమంత్రి తప్పు చేస్తే.. మీరేం చేశారు? గతంలో జగన్ కారు టైర్ల కింద నలిగి ఒకరు చనిపోయారు. ఇవన్నీ వీళ్లకు చిన్న విషయాలులానే ఉంటాయి' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్రాహ్మణీ స్టీల్స్‌కు అప్పట్లో ఎకరాకు రూ.19 వేల చొప్పున 11 వేల ఎకరాలు కేటాయించారని మంత్రి తెలిపారు. బ్రాహ్మణీ వల్ల లబ్ది పొందింది.. గాలి జనార్దన్ రెడ్డి, జగన్ రెడ్డిలు మాత్రమే అని అన్నారు. లీగల్ ప్రాసెస్ చూసుకొని ఆ భూములను స్వాధీనం చేసుకుంటున్నామని చెప్పారు. జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో చేసిందేమీ లేదని విమర్శించారు. జగన్ హయాంలో 250 మంది మత్స్యకారులు చనిపోతే ఒక్కరికీ పరిహారం ఇవ్వలేదని అన్నారు. ఇటీవల జరిగిన ప్రమాదంలో బాధిత మత్స్యకారుల కుటుంబాలకు కూటమి ప్రభుత్వం ఒక్కొక్కరికీ రూ.10 లక్షల పరిహారం ఇచ్చినట్లు తెలిపారు. జగన్ హయాంలో జాబ్ క్యాలెండర్ అని చెప్పి ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని.. కూటమి ప్రభుత్వ హయాంలో 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశామన్నారు. మళ్లీ నోటిఫికేషన్‌లు ఇస్తున్నామని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

## 'అభయ' కార్యక్రమాన్ని ప్రారంభించిన అనిత

**విజయవాడ, జూలై 15 రిపబ్లిక్ న్యూస్ :**

సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు చాలా అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రజలకు హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. సైబర్ నేరాలపై ఓ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అనకాపల్లి జిల్లాలోని వేంపాడు టోల్ ప్లాజా సమీపంలోని భారతి కన్వెన్షన్‌లో 'అభయ' కార్యక్రమాన్ని హోం మంత్రి అనిత ప్రారంభించారు. ఈ సందర్భంగా 'అభయ' పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, 'మహిళల భద్రత – మా బాధ్యత' అంటూ అనకాపల్లి పోలీసులు మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ప్రశంసించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. ఎన్నో పోరాటాల వలన మహిళలకు స్వేచ్ఛ వచ్చిందని గుర్తు చేశారు. మహిళలకు ధైర్యం కల్పించడానికి 'అభయ' కార్యక్రమాన్ని పోలీసులు ప్రారంభించారని తెలిపారు. చట్టాలపై అందరికీ అవగాహన ఉండాలని మంత్రి అనిత అభిప్రాయపడ్డారు. శక్తి యాప్, శక్తి టీమ్స్ ద్వారా మహిళలకు రక్షణ కల్పిస్తున్నామని చెప్పారు. పిల్లలను తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తున్నారని... కష్టపడి చదువుకొని, ఉన్నత స్థాయికి వెళ్ళాలని ఈ సందర్భంగా పిల్లలకు ఆమె సూచించారు. ఆడపిల్లలు ధైర్యంగా ఉండాలని అనిత సూచించారు. ఎవరైనా మిమ్మల్ని ఇబ్బంది పెడితే తక్షణమే 112కి కాల్ చేయాలని అన్నారు. చట్టాలు చాలా కఠినంగా ఉన్నాయని వివరించారు. బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోకండి అంటూ పిల్లలకు హితవు పలికారు. ప్రతి పాఠశాల, కళాశాలల్లో కూడా అభయ ఫిర్యాదుల బాక్సులు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు.

# మీకు నేనున్నా

**మొదటిపేజీ తరువాయి**

ఒక్క పంటకు కూడా గిట్టుబాటు ధర లేదని విమర్శించారు. దున్నపోతు మీద వాన పడినట్టు ప్రభుత్వం తీరు ఉందని విమర్శించారు. ఆక్వా రంగం ఐదు లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తుందని జగన్ తెలిపారు. చంద్రబాబు సానుభూతిపరులే సిండికేట్‌గా ఏర్పడి రైతులను దోచుకుంటున్నారని ఆరోపించారు. ఫీడ్, సీడ్ రేట్లు చంద్రబాబు మనుషులే ఫైనల్ చేస్తారని, చంద్రబాబు సిండికేట్ రాష్ట్రాన్ని నడిపిస్తోందని ఎద్దేవా చేశారు. ఫీడ్ రేట్లు కేజీకి రూ.14 నుంచి 16కి ఎడాపెడా పెంచేశారని, ముష్టి వేసినట్టు కేజీకి రూ.2 తగ్గిస్తే సరిపోతుందా అని ప్రశ్నించారు. రేట్లు పెంచితే పెంచేస్తారని... రేట్లు తగ్గితే తగ్గించరా అని మండిపడ్డారు. వైసీపీ హయాంలో ఆక్వా రైతుల కోసం 'అప్సడా' ఏర్పాటు చేశామని... సీడ్, ఫీడ్, మార్కెటింగ్‌లో సమస్యలు వస్తే పరిష్కరించామని గుర్తు చేశారు. చంద్రబాబు వచ్చాక 'అప్సడా'ను నిర్వీర్యం చేశారని విమర్శించారు. రొయ్యలకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకున్నామని, రొయ్యలకు మద్దతు ధర తగ్గకుండా మానిటర్ చేశామని తెలిపారు. రైతుకు గిట్టుబాటు ధర తగ్గకూడదని చట్టం చేశామన్నారు. ఈరోజు కేజీ కౌంట్ రూ.230లు దాటని పరిస్థితి ఉందని చెప్పారు. ఆక్వా రైతులకు తాము 1.50కే యూనిట్ విద్యుత్ అందించామని, ఐదేళ్లలో సబ్సిడీ కింద రూ.3,306 కోట్లు చెల్లించామని గుర్తు చేశారు. చంద్రబాబు ఎగ్గొట్టిన రూ.401 కోట్ల సబ్సిడీ బకాయిలు చెల్లించామన్నారు. చంద్రబాబు ప్రతి అడుగు మోసమని విమర్శించారు. ఆక్వా రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చారా? అని ప్రశ్నించారు.

**ముద్రగడ పాడె మోసిన జగన్**



మాజీ మంత్రి, కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం భౌతిక కాయానికి వైసీపీ అధినేత జగన్ నివాళులర్పించారు. ముద్రగడ కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పిన జగన్, కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ముద్రగడ పార్థివ దేహానికి రాజకీయ ప్రముఖులు, ప్రజలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి నివాళులర్పిస్తున్నారు. కాసేపటి క్రితం ముద్రగడ అంత్యక్రియలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ముద్రగడ పాడెను జగన్, వైసీపీ కీలక నేత బొత్స సత్యనారాయణ మోశారు.

## తెలంగాణ, కర్ణాటక సహా నాలుగు రాష్ట్రాల్లో

# ఎస్ఐఆర్ పొడిగింపు

**మొదటిపేజీ తరువాయి** తెలంగాణలో ఆగస్టు 10న, పంజాబ్‌లో ఆగస్టు 13న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురిస్తారు. అభ్యంతరాలు, ఫిర్యాదుల స్వీకరణకు తెలంగాణలో సెప్టెంబర్ 9 వరకు, పంజాబ్‌లో సెప్టెంబర్ 12 వరకు అవకాశం కల్పించారు. అనంతరం, అక్టోబర్ 12న రెండు రాష్ట్రాల్లోనూ తుది ఓటర్ల జాబితాను విడుదల చేస్తారు. ఢిల్లీ, కర్ణాటక రాష్ట్రాల్లో జూన్ 30న ప్రారంభమైన ఇంటింటి సర్వే గడువును ఆగస్టు 8 వరకు పొడిగించారు. ఆగస్టు 17న ముసాయిదా జాబితాను విడుదల చేసి, సెప్టెంబర్ 16 వరకు అభ్యంతరాలను స్వీకరిస్తారు. అన్ని ప్రక్రియలను పూర్తి చేసి, అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితాను వెల్లడిస్తారు. బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓ) చేపట్టే ఇంటింటి సర్వేలో భాగంగా నకిలీ ఓట్లు తొలగింపు, మరణించిన వారి పేర్ల తొలగింపు, చిరునామా మార్పులు వంటి సవరణలు చేపడతారు. సవరించిన గడువులను కచ్చితంగా పాటించాలని ఆయా రాష్ట్రాల ఎన్నికల ప్రధాన అధికారులను కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది.

# ఆయుష్ వైద్యానికి హబ్ గా ఆంధ్రప్రదేశ్

**వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి**

**విజయవాడ, జూలై 15 రిపబ్లిక్ న్యూస్ :**

ఆయుష్ వైద్యానికి ఆంధ్రప్రదేశ్ హబ్ గా మారుస్తున్నామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో అత్యంత నిరాదరణకు గురైన ప్రాచీన ఆయుష్ వైద్యానికి పునరుజ్జీవం తెచ్చేందుకు రూ. 414 కోట్లతో అభివృద్ధి చర్యల్ని చేపట్టామని చెప్పారు. విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో బుధవారం "ఔషధ మొక్కల స్థిరమైన సాగు, ఆర్థిక వృద్ధి, మార్కెటింగ్ మౌలిక సదుపాయాలు" అంశంపై జరిగిన రాష్ట్ర సదస్సుకు ముఖ్య అతిథిగా మంత్రి సత్యకుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ ఆయుష్ (ఆయుర్వేదం, యోగా, యునాని, సిద్ధ, నేచురోపతి, హోమియోపతి) విభాగం పరిధిలో భారీ అంచనా వ్యయంతో వైద్య మౌలిక సదుపాయాల అభివృద్ధి ప్రాజెక్టులను వేగవంతం చేస్తున్నామని వెల్లడించారు. కేవలం రోగం వచ్చిన తర్వాత చికిత్స అందించే 'రియాక్టివ్?క్యూరేటివ్' విధానం నుంచి, రోగాలను ముందుగానే గుర్తించి నివారించే 'ప్రెడిక్టివ్?ప్రివెంటివ్?వెల్‌నెస్ సెంట్రిక్' ఆరోగ్య విధానం వైపు ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలిపారు. ఈ క్రమంలో ప్రాచీన ఆయుష్ వైద్య సేవల విస్తరణలో భాగంగా రూ. 280 కోట్లతో నాలుగు కొత్త ఆయుష్ మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ధర్మవరం, పిఠాపురంలలో ఆయుర్వేద వైద్య కళాశాలలు, ప్రొద్దుటూరులో యునాని కళాశాలలు రాబోతున్నాయని చెప్పారు. ఒక్కో కళాశాలకు రూ. 70 కోట్లు వ్యయం చేస్తామని చెప్పారు. ఇప్పటికే విశాఖపట్నంలో నేచురోపతి మెడికల్ కళాశాల నిర్మాణ పనులు (మొత్తం రూ. 280 కోట్లు ) పూర్తికావొచ్చాయని తెలిపారు. అదేవిధంగా తిరుపతి, గిద్దలూరు, నందిగామ, తెనాలి, టెక్కలి, రంపచోడవరంలలో ఇంటిగ్రేటెడ్ ఆయుష్ ఆస్పత్రుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ ఇంజిగ్రేటెడ్ ఆసుపత్రులకు ఒక్కో దానికి రూ. 90 కోట్లు వెచ్చిస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రూ. 44 కోట్లతో తలపెట్టిన1,500కు పైగా ఆయుష్ డిస్పెన్సరీల ఆధునికీకరణ పనులు చివరి దశకు చేరుకున్నాయన్నారు. త్వరలో కేంద్ర ఆయుష్ శాఖ మంత్రి రాష్ట్ర పర్యటనకు రానున్నారని, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, శ్రీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమక్షంలో అభివృద్ధి పనులు ప్రారంభిస్తామన్నారు. మరోవైపు ప్రభుత్వ ఆరోగ్య సంస్కరణల ఫలితంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఓపీ సేవలు సుమారు 20 శాతం పెరిగాయన్నారు. గుంటూరు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో 255 ఓపెన్ హార్ట్ శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించడం ప్రభుత్వ వైద్య సామర్థ్యానికి నిదర్శనమన్నారు. ప్రభుత్వ కృషి కారణంగా ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఎంబిబియస్ సీట్లు భారీగా పెరుగుతున్నాయని చెప్పారు. ఔషధ మొక్కల పెంపకానికి మంచి డిమాండ్ఆయుర్వేదం, యునాని, హోమియోపతి, నేచురోపతి వంటి భారతీయ వైద్య విధానాలపట్ల ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు ఔషధ మొక్కల పెంపకం ద్వారా రైతుల అభ్యున్నతి కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి చెప్పారు. మునగ, అలోవెరా వంటి మొక్కలకు ప్రపంచ వ్యాప్తంగా మంచి డిమాండ్ ఉందని చెప్పారు. రైతు ఉత్పత్తుల్ని విలువ ఆధారిత ఔషధ మొక్కల ద్వారా డిమాండ్ పెరిగేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. అశ్వగంధ, మునగాకు, ఉసిరి వంటి ఔషధ మొక్కలకు అంతర్జాతీయంగా పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని, రైతులు, విద్యార్థులు ఈ రంగంలో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ, వైద్య శాఖలు సమన్వయంతో పనిచేసి ఔషధ మొక్కల సాగును మరింత ప్రోత్సహిస్తాయని తెలిపారు.

# నదుల అనుసంధానంతోనే కరువు నివారణ

**మొదటిపేజీ తరువాయి**

రెండేళ్లలో ఇరిగేషన్ ప్రాజెక్టులపై రూ.24వేల కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. ఇబ్రహీంపట్నం సమీపంలోని కృష్ణా-గోదావరి పవిత్ర సంగమం వద్ద జలహారతి అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు.

ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలోని కృష్ణా- గోదావరి జలాల పవిత్ర సంగమం వద్ద జలహారతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. సంప్రదాయ దుస్తుల్లో కృష్ణవేణి – గోదావరి నదుల సంగమ ప్రాంతంలో ప్రత్యేక పూజలు నిర్వహించి జలాలకు పుష్పమాల, వస్త్రాలు, పసుపు- కుంకుమ సమర్పించారు. కృష్ణా-గోదావరి పవిత్ర సంగమం వద్ద జలహారతి ఇచ్చారు. మార్చి 2027 నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని ప్రకటించారు. గుంటూరు ఛానల్ ఆధునికీకరణకు ఈనెలలో శంకుస్థాపన చేస్తామని తెలిపారు. పోలవరం ఎడమ కాలువ పనులు పూర్తయ్యాయని, ఆగస్టు 14న అనకాపల్లిలో గోదావరి జలాలకు జలహారతి ఇస్తామని ప్రకటించారు. సెప్టెంబరు 1న వెలిగొండ ఫేజ్-1 ప్రాజెక్టు జాతికి అంకితం చేస్తామన్నారు. ఎక్కడ నాకు పేరొస్తుందోనని.. నాడు పట్టిసీమ నిర్మిస్తుంటే అందరూ నన్ను విమర్శించారు. పట్టిసీమ ఒట్టిసీమ అన్నారు. విమర్శలు పట్టించుకొని ఉంటే పదేళ్లలో కృష్ణాడెల్టా ఏమయ్యేదో. వారి విమర్శలు పట్టించుకోకుండా రూ.1300 కోట్లు ఖర్చు పెట్టి పట్టిసీమ పూర్తిచేశా. గోదావరి నుంచి కృష్ణానదికి 450 టీఎంసీలు తీసుకొచ్చాం. పట్టిసీమ వల్ల కరవు సీమ.. హార్టికల్చర్ హబ్‌గా తయారైంది. నీళ్లుంటే పరిశ్రమలు వస్తాయి, ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. ఆపై ప్రముఖ ఇంజినీర్ కేఎల్ రావు 124వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ..

శ్రీశైలం, నాగార్జునసాగర్ లాంటి అతిపెద్ద ప్రాజెక్టుల నిర్మాణంలో కేఎల్ రావు కీలకపాత్ర పోషించారు. ఆయన విజయవాడలో జన్మించడం మన అదృష్టం. ముగ్గురు ప్రధానుల దగ్గర పనిచేసిన గొప్ప వ్యక్తి. నీళ్లు ఎక్కడ ఉంటే అక్కడ అభివృద్ధి జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్‌కు అన్నపూర్ణగా ఖ్యాతి గడించిందటే కృష్ణా, ఉభయగోదావరి జిల్లాలే కారణం. శ్రీశైలం, నాగార్జునసాగర్ నిర్మించకుంటే ఏపీ ఇబ్బంది పడేది. ఏడాదిలో పట్టిసీమ పూర్తి చేసి కృష్ణాడెల్టాను కాపాడిన ఘనత తెలుగుదేశం పార్టీదని వివరించారు. 80 టీఎంసీలతో 13 లక్షల ఎకరాలు స్థిరీకరించాం. గోదావరి నుంచి ఏటా 2వేల టీఎంసీలు సముద్రంలో కలుస్తాయి. ఏడాదిలో గొల్లపల్లి రిజర్వాయర్ పూర్తి చేసి.. కియా ఫ్యాక్టరీ ఏర్పాటు చేశాం. అమరావతిని నిర్మిస్తుంటే విమర్శిస్తున్నారు. విజయవాడ, గుంటూరు, మంగళగిరి కలిపితే అమరావతి. 99శాతానికి పైగా రైతులు అమరావతికి భూములు ఇచ్చారు. ఆగస్టు 15 నాటికి సీడ్ యాక్సిస్ రోడ్డు పూర్తవుతుంది. సీడ్ యాక్సిస్ రోడ్డులో ప్రయాణిస్తే.. అమరావతి విశిష్టత తెలుస్తుందని సీఎం అన్నారు. ఇంజినీర్‌గా కేఎల్ రావు స్ఫూర్తి ప్రతి గ్రామానికీ తీసుకెళ్లేలా ప్రభుత్వం కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. పట్టిసీమ నుంచి గోదావరి జలాలు కృష్ణమ్మ చెంతకు చేరి ఈ డెల్టాను సస్యశ్యామలం చేస్తున్నాయన్నారు. శ్రీశైలం, నాగార్జున సాగర్‌లకు కృష్ణా నది నుంచి నీటి ప్రవాహం తగ్గిందని తెలిపారు. రైతులు పండించిన పంటలు తుఫాన్ల బారిన పడి నష్టపోతున్న దుస్థితి నుంచి రక్షించాలనే పట్టిసీమ ప్రాజెక్టు చేపట్టామని సీఎం వెల్లడించారు. శ్రీశైలం, నాగార్జున సాగర్, హీరాకుడ్, కోసీ లాంటి ప్రధానమైన డ్యామ్‌ల నిర్మాణంలో కేఎల్ రావు కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ఐక్యరాజ్య సమితి తరఫున అంతర్జాతీయ జల నిపుణులుగా ఈజిప్ట్, సూడాన్ లాంటి దేశాల్లోనూ సేవలందించారన్నారు. విజయవాడలో పుట్టి ఎంపీగా ఎన్నికై ముగ్గురు ప్రధానుల వద్ద కేఎల్ రావు కేంద్రమంత్రిగా పనిచేశారని గుర్తుచేశారు. నీటి పారుదల రంగం, జల విద్యుత్ ఉత్పత్తి లాంటి అంశాలపై పనిచేసి దేశానికి సేవలందించారన్నారు. గోదావరి ప్రాంతంలో ధవళేశ్వరం, కృష్ణానదిపై కృష్ణాబ్యారేజీని సర్ ఆర్థర్ కాటన్ నిర్మాణం చేశారని.. ఇది ఏపీని దేశానికే అన్నపూర్ణగా మార్చిన నిర్ణయమని సీఎం చెప్పుకొచ్చారు. కేఎల్ రావు ఈ ప్రాజెక్టులను ఆధునీకరించి డెల్టాను సస్యశ్యామలం చేశారన్నారు. శివరామకృష్ణయ్య, కేఎల్ రావు తర్వాత ఆంధ్రప్రదేశ్ సాగునీటి రంగంపై ఆలోచించిన వ్యక్తి ఎన్టీఆర్ అని.. సాగునీటి రంగాన్ని తీర్చిదిద్దటంలో వీరంతా స్ఫూర్తి అంటూ వెల్లడించారు. వాగులు, వంకలు, నీటి ఊటలు కూడా ఇప్పుడు అడుగంటిపోయాయని, భూగర్భజలాలను పెంచేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. రాయలసీమ ప్రాంతం ఎడారిగా మారిపోకుండా చర్యలు చేపట్టామని చంద్రబాబు తెలిపారు. గోదావరి- కావేరి అనుసంధానించాలని కేఎల్ రావు ప్రతిపాదించారని గుర్తుచేశారు. నదుల అనుసంధానం జరిగితే భారత్‌కు అద్భుతమైన అవకాశాలు వస్తాయన్నారు. గంగా-కావేరీ అనుసంధానం కోసం మాజీ ప్రధాని వాజ్‌పేయి హయాంలో ఓ టాస్క్‌ఫోర్సును ఏర్పాటు

చేశారన్నారు. 2014లో విభజన తర్వాత బస్సులోనే బస చేసి కృష్ణా డెల్టాకు న్యాయం చేసేలా పట్టిసీమ ప్రారంభించామని ఆనాటి సంగతులను గుర్తుచేశారు. 80 టీఎంసీల గోదావరి నీటిని తీసుకువచ్చి కృష్ణా డెల్టాను సస్యశ్యామలం చేశామన్నారు. నీల వర్ణంలోని కృష్ణా జలాలు, అరుణ వర్ణంలోని గోదావరి జలాలు కలిసి ఈ ప్రాంతంలో బంగారం పండించాయని ఆనందం వ్యక్తం చేశారు. గోదావరి నుంచి కనీసం సగటున ఏడాదికి 2 వేల టీఎంసీల నీరు సముద్రంలోకి వెళ్తోందన్నారు. 2027 మార్చి నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని... రాష్ట్రానికి జీవనాడిగా మారుస్తామని స్పష్టం చేశారు. పట్టిసీమ వట్టిసీమ అని అవహేళన చేశారని.. ప్రాజెక్టు దండగ అన్నారని... ఇప్పుడు ఆ నీరే డెల్టాను కాపాడుతోందని సీఎం తెలిపారు. ఆ నీరే రాకపోతే కృష్ణా డెల్టా పరిస్థితి ఏమిటన్నది అంతా ఆలోచించాలన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైటెక్ సిటీ నిర్మిస్తే దండగన్నారని.. ధైర్యంగా ముందుకు వెళ్లబట్టే ఐటీకి కేంద్రంగా హైదరాబాద్ నిలబడిందని చెప్పుకొచ్చారు. ఇప్పుడు అమరావతిని కూడా అద్భుతమైన నగరంగా నిర్మిస్తుంటే కొందరు అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. ప్రతిపక్షంలోని కొందరు.. రైతుల్ని రెచ్చగొట్టి సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణాన్ని అడ్డుకునే ప్రయత్నం చేశారని సీఎం చంద్రబాబు ఆరోపణలు గుప్పించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు నిమ్మల రామానాయుడు, అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్, ఎంపీ కేశినేని శివనాథ్, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తదితరులు హాజరయ్యారు.

# పోక్సో చట్టాన్ని కఠినంగా అమలు చేయాలి

ఈ దుర్ఘటనపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన బుధవారం ఒక లేఖ రాశారు. పోక్సో చట్టాన్ని మరింత పకడ్బందీగా అమలు చేయాలని, బాధితులకు పూర్తిస్థాయి భద్రత కల్పించేలా కఠిన చర్యలు చేపట్టాలని ఆ లేఖలో విజ్ఞప్తి చేశారు.

షాబాద్‌లో జరిగిన ఈ దారుణ ఉదంతాన్ని పవన్ కల్యాణ్ తన లేఖలో ప్రధానంగా ప్రస్తావించారు. పోక్సో కేసులో నిందితుడిగా ఉన్న రాజ్‌కుమార్, 16 ఏళ్ల బాధితురాలితో పాటు ఆమె తల్లి, నానమ్మను పొట్టనబెట్టుకున్నాడు. ఆ తర్వాత తనతో గొడవపడుతుందని భార్య, ఇద్దరు పిల్లలను చంపేసి, ఆపై తాను కూడా ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ దారుణం వ్యవస్థీకృత వైఫల్యానికి నిదర్శనమని పవన్ కల్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. పోక్సో కేసుల్లో దర్యాప్తులో నిర్దిష్ట కాలపరిమితిని పాటించాలని, సాక్ష్యాధారాలు తారుమారుకు తావులేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

సదరు కేసులో నిందితుడికి ముందస్తు బెయిల్ లభించడం, అదే సమయంలో బాధితుల కుటుంబానికి తగిన రక్షణ కల్పించడంలో పోలీసులు విఫలమవడంపై పవన్ తీవ్ర విమర్శలు గుప్పించారు. పోక్సో కేసులకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని సుప్రీంకోర్టు గతంలో పలుమార్లు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు.

## పారిశ్రామికి అభివృద్ధి లక్ష్యంగా ప్రోత్సాహం

**మొదటిపేజీ తరువాయి**

మంత్రులు శ్రీధర్ బాబు,జూపల్లి కృష్ణా రావు, వాకిటి శ్రీహరి,అమర రాజా గ్రూప్ చైర్మన్ గల్లా జయదేవ్,ప్రభుత్వ విప్ యన్నం శ్రీనివాస్ రెడ్డి,ఎంపీ లు డీకే అరుణ,మల్లు రవి, ఉమ్మడి జిల్లా ఎంఎల్ఏ లు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు హాజరయ్యారు. అమర రాజా గిగా కారిడార్‌లో కస్టమర్ క్వాలిఫికేషన్ ప్లాంట్ తయారీ యూనిట్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. అనంతరం ప్లాంట్ ఆవరణలో ముఖ్యమంత్రి మొక్క నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమరరాజా అద్భుతమైన పరిశ్రమను ఇక్కడ ఏర్పాటు చేసిందని, 1983 లో అమరరాజా చిత్తూరు జిల్లాలో మొదటిసంస్థను ఏర్పాటు చేసిందన్నారు. అమర రాజా సంస్థ ఏర్పాటు చేసి 40 యేళ్లు అవుతోందన్నారు. అమర రాజా గ్లోబల్ సంస్థ.. అంటూ అమర రాజా కు దేశంలో పోటీ లేదన్నారు. చైనా, జపాన్, జర్మని, కొరియా లాంటి దేశాలనుఆదర్శంగా తీసుకుని అమర రాజా సంస్థ పనిచేస్తోందన్నారు. ప్రపంచంలో చైనా ఈవీవెహికిల్స్ కు లీడర్ గా ఉంది.. ఈవీ లో చైనాతో అమర రాజా సంస్థ పోటీ పడిపనిచేస్తోంది.. కాలుష్యం వేగంగా విస్తరిస్తోంది.. వాతావరణంలో మార్పులు వేగంగా వస్తున్నాయి.. ఎలినినో ప్రభావం కారణంగా వర్షాలు పడటం లేదు.. రైతులు ఇబ్బంది పడుతున్నారు.. కోవిడ్ తర్వాత వాతావరణంలోచాలా మార్పులు వచ్చాయని సిఎం అన్నారు. కాలుష్యం తగ్గించుకోవాల్సిన అవసరం ఉంది.. కాలుష్య నియంత్రలోఈవీవెహికిల్స్అవసరం ఉంది.. దివిటిపల్లి అమర రాజా యూనిట్ లో 700 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు..ఇందులో 400 మంది మహిళా ఉద్యోగులు ఉండటంమహిళా సాధికారిత కు నిదర్శనం.. తెలంగాణ రైజింగ్ 2047 లో భాగంగా పాలసీలుతీసుకువస్తున్నాం.. ప్రస్తుతం దేశ జీడీపీలో5 శాతం తెలంగాణ వాటా గా ఉంది.. కాని నేను దీనిపైన సంతోషంగా లేను.. దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచడమే మా లక్ష్యం.. 2034 నాటికి తెలంగాణను వన్ట్రిలియన్డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలన్నదే మా ధ్యేయం అన్నారు. అమర రాజా లాంటి సంస్థలు తెలంగాణ రైజింగ్ కు మద్దతుగా ఉంటున్నాయి.. తెలంగాణనుక్యూర్, ప్యూర్, రేర్ గా విభజించిపాలసీలు రూపొందించి ముందుకు వెళ్తున్నాం.. బ్లూ కాలర్ జాబ్ ల కోసం ఏటీసీలు, పాలిటెక్నిక్ లు ఏర్పాటు చేస్తున్నాం.. ఉమ్మడి జిల్లాలోని కల్వకుర్తి, బీమా, ఆర్డీఎస్, నెట్టంపాడు వంటి ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నాం.. త్వరలోనే మహబూబ్‌గర్ జిల్లా ప్రజలకుశుభవార్త వినిపిస్తున్నాం. పక్క రాష్ట్రంతో సంప్రదింపులుజరుగుతున్నాయి.. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలకు 90 టీఎంసీ లు సాధించే దిశగాచర్చలుజరుగుతున్నాయి.. డిండి ప్రాజెక్టుకు 30 టీఎంసీ కేటాయింపుల పై చర్చలుజరుపుతున్నాం.. పరిశ్రమలకు అనుకూల వాతావరణంసృష్టించి జిల్లా లో ఉపాధి అవకాశాలుకల్పిస్తాం.. పాలమూరు జిల్లాలో చాలా మంది రైతులు అమర రాజా కు భూములు ఇచ్చారు.. అత్యధిక ఉద్యోగాలు వాళ్లకుఇవ్వాలని కోరుతున్నట్లు వెల్లడించారు. ఆర్ అండ్ బీ మినిస్టర్ గా గల్లాజయ్ దేవ్ తల్లి గల్లా అరుణ కొడంగల్ లో చాలా రోడ్లు మంజూరు చేశారు.. నేను రెండో సారి గెలవడానికి నాకు అవి ఉపయోగపడ్డాయని రేవంత్ అన్నారు.

---------------

# ‘చంద్రప్పన్’ తో దర్శకుడిగా సోలేమాన్

**జూలై 24న ప్రపంచవ్యాప్తంగా విడుదల**

**నిజ సంఘటనల ఆధారంగా నిర్మాణం**

**డాక్టర్ హరిప్రసాద్ విలన్ పాత్ర పోషించిన చిత్రం**



**అనంతపురం ప్రతినిధి, జూలై 15,(రిపబ్లిక్ న్యూస్):** మదనపల్లి ప్రాంతానికి చెందిన డాక్టర్ పి. సోలేమాన్ చంద్రప్పన్‌తో దర్శకుడిగా అరంగేట్రం చేశారు. వృత్తి రీత్యా సోలేమాన్ వైద్యుడు అయితే సినిమా రంగంపై ఉన్న మక్కువతో వైద్య వృత్తి నుంచి సినిమా రంగం వైపు మొగ్గు చూపాడు. అందులో భాగంగా రాయలసీమ ప్రాంతానికి చెందిన వారిని తొలుత నటీనటులుగా ఎంపిక చేసి తన సొంత నిర్మాణంలో నటీనటులకు అవకాశం కల్పించి సినిమా రంగానికి పరిచయం చేశారు. ఈ సినిమా నిర్మాణం మొత్తం మదనపల్లి ప్రాంతాలలో జరిగినట్లు వివరించారు.

రాయలసీమ యాస,భాష, నటీనటులతో డాక్టర్ సోలేమాన్ తొలి చిత్రం కావడం రాయలసీమ ప్రాంత నివాసులుగా హర్షించదగ్గ విషయం.

**ఎలిజెంట్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై సినిమా నిర్మాణం**

రాయలసీమ వాసులలో దాగి ఉన్న కళా ప్రతిభను వెండితెరకు పరిచయం చేయాలనే లక్ష్యంతో రూపొందించిన ‘చంద్రప్పన్’ చిత్రం జూలై 24న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఎలిజెంట్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై నిర్మితమైన ఈ చిత్రానికి డాక్టర్ పి. సోలేమాన్ నిర్మాతగా వ్యవహరించడమే కాకుండా కథ, స్క్రీన్‌ప్లే, సంభాషణలు, పాటలు, దర్శకత్వ బాధ్యతలను కూడా స్వయంగా నిర్వహించడం విశేషం. బుధవారం అనంతపురం ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం చిత్ర విశేషాలను చిత్రబృందం వెల్లడించింది.

**సామాజిక సందేశాన్ని అందించేలా కథను మలిచా**

ఈ సందర్భంగా దర్శకుడు డాక్టర్ పి. సోలేమాన్ మాట్లాడుతూ సమాజంలో చోటుచేసుకున్న కొన్ని నిజ జీవిత సంఘటనలను ఆధారంగా చేసుకుని చిత్రాన్ని రూపొందించామని తెలిపారు. వినోదంతో పాటు సామాజిక సందేశాన్ని అందించేలా కథను మలిచామని చెప్పారు. రాయలసీమ ప్రాంతంలోని యువతలో నటనా ప్రతిభకు అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో దాదాపు 300 మంది నూతన నటీనటులను ఎంపిక చేసి సినిమాలో భాగస్వాములను చేశామని వివరించారు. ఈ చిత్రంలో సోనాలి, డాక్టర్ హరిప్రసాద్, మహిత, రామ్మోహన్, మస్తాన్, షేక్ష తదితరులు ప్రధాన పాత్రల్లో నటించారని తెలిపారు. కొత్తవారైనా ప్రతి ఒక్కరూ తమ పాత్రలకు పూర్తి న్యాయం చేశారని, ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా సినిమా రూపొందిందని పేర్కొన్నారు. ప్రాంతీయ ప్రతిభకు ఈ చిత్రం ఒక మంచి వేదికగా నిలుస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.




**పరిశ్రమకు ప్రతిభావంతులు రావడానికి ఈ చిత్రం మార్గదర్శకం**

సినిమాలో కీలక పాత్ర పోషించిన డాక్టర్ హరిప్రసాద్ మాట్లాడుతూ సాధారణంగా వైద్యులు మంచి డాక్టర్లుగా ఎదగాలని కలలు కంటారని, అయితే డాక్టర్ పి. సోలేమాన్ మాత్రం తనలోని సృజనాత్మకతతో దర్శకుడిగా కూడా రాణించడం అభినందనీయమన్నారు. కథను తెరపై ఆవిష్కరించిన తీరు ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని చెప్పారు. తాను ఈ చిత్రంలో విలన్ పాత్రలో నటించడం కొత్త అనుభవమని, పాత్రకు పూర్తి న్యాయం చేసేందుకు కృషి చేశానన్నారు. సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుని ఘన విజయం సాధిస్తుందనే నమ్మకం వ్యక్తం చేశారు.అందులో భాగంగా జూలై 24న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ‘చంద్రప్పన్’ చిత్రాన్ని ప్రేక్షకులతో పాటు మీడియా ప్రతినిధులు కూడా ఆదరించి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. రాయలసీమ నుంచి సినీ పరిశ్రమకు మరింత మంది ప్రతిభావంతులు రావడానికి ఈ చిత్రం మార్గదర్శకంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# చమన్ సాబ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం

## సతీమణి రమీజా బేగం, కొడుకు ఉమర్ ముక్తార్ పిలుపు

**66వ జయంతి సందర్భంగా కుటుంబ సభ్యులు, ప్రముఖులు ఘన నివాళులు -కేఎస్ఆర్ కళాశాలలో సేవా కార్యక్రమాలు**








**అనంతపురం /రాప్తాడు సంక్షేమం, జూలై 15, (రిపబ్లిక్ న్యూస్):** టిడిపి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చమన్ సాబ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేసిన చమన్ సాబ్ ఆశయాలను భావితరాలకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని కుటుంబ సభ్యులు, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పేర్కొన్నారు. చమన్ సాబ్ 66వ జయంతి సందర్భంగా కేఎస్ఆర్ కళాశాల ప్రాంగణంలో చమన్ సాబ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా చమన్ సాబ్ సతీమణి రమీజా బేగం, గనులు, భూగర్భ జల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, సీఎం సలహాదారు షరీఫ్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ధర్మవరం టీడీపీ ఇన్‌చార్జి పరిటాల శ్రీరామ్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు, సీపీఐ నాయకుడు జాఫర్, న్యాయవాది గురుప్రసాద్, మాజీ గ్రంథాలయ చైర్మన్ గౌస్ ముద్దీన్, దేవర్ల మురళి, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, అధ్యాపకులు, పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

**చమన్ సాబ్ జ్ఞాపకార్థం కంప్యూటర్ ల్యాబ్**

ఈ సందర్భంగా చమన్ సాబ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు.కళాశాల అభివృద్ధికి చమన్ ఫౌండేషన్ విశేష సహకారం అందిస్తోందని కేఎస్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ నాగరత్నమ్మ తెలిపారు. విద్యార్థుల కోసం మధ్యాహ్న భోజన పథకాన్ని ఫౌండేషన్ ద్వారా అమలు చేస్తున్నామని, 10 కంప్యూటర్లను అందజేయడంతో పాటు కంప్యూటర్ ల్యాబ్‌కు చమన్ సాబ్ పేరు పెట్టనున్నట్లు వెల్లడించారు. కళాశాల రూ.20 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న ప్రహరీ గోడకు సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్థసారథి అందించిన ఆర్వో ప్లాంట్, సిద్ధిజల ప్లాంట్ వల్ల విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందుతోందన్నారు. మధ్యాహ్న భోజనం, మెరుగైన రికార్డుల నిర్వహణ, విద్యార్థి సంక్షేమ కార్యక్రమాల కారణంగా కళాశాలలో ప్రవేశాలకు డిమాండ్ పెరిగిందని చెప్పారు.

**తండ్రి వారసత్వాన్ని నిలబెడుతున్న ఉమర్**

ఫౌండేషన్ చైర్‌పర్సన్ రమీజా బేగం మాట్లాడుతూ చమన్ సాబ్ సేవా కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకుని సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు కొనసాగి స్తున్నామని తెలిపారు. ఆయన ఆశయాలను ఉమర్ ముక్తార్ ముందుకు తీసుకెళు ్తండడం ఆనందంగా ఉందన్నారు.

**పరిటాల శ్రీరామ్, ఉమర్ ముక్తార్ రామలక్ష్మణుల్లా కలిసి ప్రజాసేవ**

గనులు, భూగర్భ జల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ చమన్ సాబ్ బీసీలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన నాయకుడని కొనియాడారు. పరిటాల శ్రీరామ్, ఉమర్ ముక్తార్ రామలక్ష్మణుల్లా కలిసి ప్రజాసేవ చేస్తున్నారని పేర్కొన్నారు. చమన్ సాబ్ ఆశయాలను ఉమర్ ముందుకు తీసుకెళ్లడం అభినందనీయమన్నారు.

**విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు**

ధర్మవరం టీడీపీ ఇన్‌చార్జి పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ తన చిన్నాన్న పరిటాల రవీంద్ర జన్మదినం సందర్భంగా ఉమర్ ముక్తార్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమని అన్నారు. వెనుకబడిన ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. రామగిరి బంగారు గనుల పునఃప్రారంభంతో ఈ ప్రాంత అభివృద్ధికి కొత్త అవకాశాలు ఏర్పడతాయని పేర్కొన్నారు.

**తండ్రి ఆశయాలను కొనసాగించడం తన బాధ్యత**

చమన్ సాబ్ కుమారుడు ఉమర్ ముక్తార్ మాట్లాడుతూ కేఎస్ఆర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలుకు చమన్ సాబ్ ఎల్లప్పుడూ అండగా నిలిచారని గుర్తుచేశారు. విప్లవ భావజాలం నుంచి ప్రజా సంక్షేమ మార్గంలో నడుస్తూ అణగారిన వర్గాల కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారని చెప్పారు. తండ్రి ఆశయాలను కొనసాగించడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు.

**ఎలాంటి స్వార్థం లేకుండా ప్రజల్లోనే జీవించిన వ్యక్తి చమన్**

హిందూపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఆర్.కొత్తపల్లిలో జన్మించిన చమన్ సాబ్ పరిటాల రవీంద్రతో కలిసి ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుగా పనిచేశారని అన్నారు. ఎలాంటి స్వార్థం లేకుండా ప్రజల్లోనే జీవించిన వ్యక్తిగా ఆయనను స్మరించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను









నిర్దేశించుకుని సమాజంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు.

**ప్రభుత్వం విద్య, ఉపాధి, పారిశ్రామిక అభివృద్ధికి ప్రాధాన్యం**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సలహాదారు షరీఫ్ మాట్లాడుతూ చమన్ సాబ్ తనకు ఎంతో ఆత్మీయుడని, పరిటాల రవీంద్రను ప్రత్యేకంగా అభిమానించే వ్యక్తి అని గుర్తుచేశారు. పరిటాల కుటుంబం, చమన్ సాబ్ కుటుంబాల మధ్య ఉన్న అనుబంధం ఆదర్శ ప్రాయమన్నారు. కుల, మత భేదాలు లేకుండా ప్రతి ఒక్కరితో సన్నిహితంగా మెలిగిన వ్యక్తిగా చమన్ సాబ్ నిలిచిపోయారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, ఉపాధి, పారిశ్రామిక అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోందని పలువురు వక్తలు పేర్కొన్నారు. విద్యార్థుల కోసం మౌలిక వసతులు, రెసిడెన్షియల్ హాస్టళ్లు, ఉపాధి అవకాశాల కల్పనకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. కియా, డిఫెన్స్ పరిశ్రమలు, రామగిరి గోల్డ్ మైన్స్ వంటి ప్రాజెక్టులతో రాయలసీమ అభివృద్ధి వేగవంతం కానుందని అభిప్రాయపడ్డారు.

# గురుకులంలో సమస్యలపై ఎస్ఎఫ్ఐ ధర్నా

**ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్**







**అనంతపురం/గుత్తి, జూలై 15: (రిపబ్లిక్ న్యూస్)**గుత్తి మండలం రాజాపురం గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ, ఐద్వా, కేవీపీఎస్ నాయకులు బుధవారం హాస్టల్ ఆవరణలో ధర్నా నిర్వహించారు. ఇటీవల విద్యార్థుల తల్లిదండ్రులు గుత్తిగుంతకల్లు జాతీయ రహదారిపై ఆందోళన చేపట్టిన నేపథ్యంలో సమస్యలను పరిశీలించేందుకు వెళ్లిన విద్యార్థి సంఘాల నాయకులను ప్రిన్సిపాల్ లోపలికి అనుమతించలేదని వారు ఆరోపించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో విద్యార్థులతో మరుగుదొడ్లు శుభ్రం చేయిస్తున్నారని, పరిసరాల్లో అపరిశుభ్రత, చెత్తాచెదారం, గడ్డి పెరిగిపోవడంతో పాములు సంచరిస్తూ విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారని తెలిపారు. తాగునీటి సౌకర్యం కూడా సరిగా లేకపోగా, నాసిరకం భోజనం అందిస్తున్నారని ఆరోపించారు.సమస్యలను బయటకు చెబితే విద్యార్థులను ఇంటికి పంపిస్తామని బెదిరిస్తున్నారని, తల్లిదండ్రులు ప్రశ్నించినా ప్రిన్సిపాల్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి నవీన్ యాదవ్, గుంతకల్లు పట్టణ అధ్యక్షుడు వంశీ మాట్లాడుతూ తల్లిదండ్రులు పెద్ద ఎత్తున ఆందోళన చేసినా జిల్లా అధికారులు స్పందించకపోవడం బాధాకరమన్నారు. విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లా అధికారులు వెంటనే విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి రేణుకమ్మ, కేవీపీఎస్ మండల కార్యదర్శి మల్లికార్జున, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు విజయ్, రాజేష్, వంశీ, చంద్రశేఖర్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# హాస్టళ్లలో వార్డెన్లు స్థానికంగా ఉండాలి

**మాల మహానాడు డిమాండ్.. తహసీల్దార్‌కు వినతి**





**అనంతపురం/వజ్రకరూరు, జూలై 15:( రిపబ్లిక్ న్యూస్)** వజ్రకరూరు మండలంలోని ఎస్సీ, ఎస్టీ హాస్టళ్ల వార్డెన్లు స్థానికంగా నివాసం ఉండేలా చర్యలు తీసుకోవాలని మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొలక బాల రామాంజనేయులు కోరారు. ఈ మేరకు బుధవారం మండల తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని బాలికల, బాలుర హాస్టళ్లలో ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందించడం లేదని ఆరోపించారు. రాగులపాడు బాలుర హాస్టల్‌లో ఇటీవల ఓ విద్యార్థి పాముకాటుకు గురికావడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. హాస్టల్ పరిసరాల్లో అపరిశుభ్రత, గడ్డి పెరిగిపోవడంతో విద్యార్థుల భద్రత ప్రశ్నార్థకంగా మారిందని తెలిపారు.

హాస్టళ్లను అధికారులు క్రమం తప్పకుండా తనిఖీ చేయకపోవడంతో వార్డెన్ల నిర్లక్ష్యం పెరిగిందని విమర్శించారు. వార్డెన్లు స్థానికంగా ఉండకపోవడంతో అత్యవసర పరిస్థితుల్లో విద్యార్థులకు సకాలంలో సహాయం అందడం లేదన్నారు. వార్డెన్లు స్థానికంగా ఉంటే ప్రమాదాలు జరిగిన వెంటనే విద్యార్థులను ఆస్పత్రికి తరలించి ప్రాణాలు కాపాడే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

హాస్టళ్లలో నెలకొన్న సమస్యలపై అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో మాల మహానాడు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని మొలక బాల రామాంజనేయులు హెచ్చరించారు.

# ఇంటి స్థలాల కోసం తహసిల్దార్ కార్యాలయం ఎదుట రిలే దీక్షలు

**ఎస్సీ మాదిగ నిరుపేదలకు పట్టాలు ఇవ్వాలని ఏపీఎంఆర్‌పీఎస్ డిమాండ్**




**అనంతపురం/గుత్తి, జూలై 15:( రిపబ్లిక్ న్యూస్)**గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ భూమిని ఎస్సీ మాదిగ నిరుపేదలకు ఇంటి స్థలాలుగా కేటాయించి పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఏపీఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో బుధవారం గుత్తి తహసిల్దార్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు.ఏపీఎంఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దాసరి సువర్ణరాజు ఆదేశాల మేరకు చేపట్టిన ఈ దీక్షల్లో నాయకులు మాట్లాడుతూ గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నంబర్లు 565689లో ప్రభుత్వ భూమి అందుబాటులో ఉన్నప్పటికీ నిరుపేద ఎస్సీ మాదిగ కుటుంబాలకు ఇంటి స్థలాలు కేటాయించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. ఆ భూమిని అర్హులైన పేదలకు పంపిణీ చేసి వెంటనే ఇంటి పట్టాలు మంజూరు చేయాలని కోరారు.మూడు రోజులపాటు రిలే దీక్షలు కొనసాగిస్తామని, అయినా అధికారులు స్పందించకపోతే ఆమరణ నిరాహార దీక్షకు దిగేందుకు కూడా వెనుకాడబోమని హెచ్చరించారు.దీక్షల్లో ఏపీఎంఆర్‌పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన ప్రసాద్, గుంతకల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి అడవి రాముడు, గుత్తి టౌన్ అధ్యక్షుడు హరి, మండల అధ్యక్షుడు లాలెప్ప శివశంకర్, ఆటో అంజి, రాజాపురం లాలు, కోటేశ్వరరావు, రంగస్వామి, గౌతమపురి కాలనీ వినయ్, కుళ్లాయి, మహేష్, సుంకమ్మ, నాయకురాలు ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# తాన అధ్యక్షుడి నూతనగృహాన్ని సందర్శించిన రాజంపేట పార్లమెంటు జనసేన ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాసరాజు.





**రైల్వే కోడూరు జూలై 15 రిపబ్లిక్ న్యూస్.** రాజంపేట నియోజకవర్గంలోని స్థానిక విద్యానగర్‌లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, అమెరికా తానా మాజీ అధ్యక్షులు వేమన సతీష్ నూతన గృహాన్ని రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాస రాజు బుధవారం మర్యాదపూర్వకంగా నూతన గృహాన్ని సందర్శించి శుభాకాంక్షలు తెలియజేశారు. వేమన సతీష్ కి అభినందనలు తెలియజేస్తూ కుటుంబ సభ్యులు సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. సమాజ సేవలోనూ, ప్రజా జీవితంలోనూ ఆయన మరింత విజయాలు సాధించాలని ఆయనకు తెలియజేసారు,ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, విశ్రాంత పోలీసు అధికారి కడిమెల్ల శ్రీనివాసరాజు తదితర ప్రముఖులు పాల్గొని తమ శుభాకాంక్షలు వేమన సతీష్ కు తెలియజేశారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ఆరోగ్యానికి యోగ సంజీవని

**యోగాసనాలతో శారీరక, మానసిక ఆరోగ్యం సాధ్యం -కర్నూలులో జిల్లా స్థాయి యోగా పోటీల ప్రారంభం**

**400 మంది క్రీడాకారుల పాల్గొనిక; రాష్ట్ర స్థాయి ఛాంపియన్‌షిప్‌కు సిద్ధం కావాలని లక్ష్మీకాంత్ రెడ్డి పిలుపు**






**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 15)**యోగ సాధన సహజ ఆరోగ్య రక్షణ కవచంలా పనిచేస్తుందని, శారీరక మరియు మానసిక ఆరోగ్య పరిరక్షణకు యోగా అత్యంత అవసరమని యోగా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. కర్నూలు నగరంలోని యునైటెడ్ క్లబ్ ఆవరణలో నిర్వహించిన జిల్లా స్థాయి యోగా పోటీలను యునైటెడ్ క్లబ్ కోశాధికారి సుధాకర్ గౌడ్, రాష్ట్ర యోగ సంఘం కార్యదర్శి అవినాష్ శెట్టి, పోటీల అబ్జర్వర్ శ్రీనివాస్‌లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులు త్వరలో జరగనున్న 51వ రాష్ట్రస్థాయి యోగాసన స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్‌లో జిల్లా తరపున పాల్గొని విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను యోగా సాధన వైపు ప్రోత్సహించడం అభినందనీయమని అన్నారు. యునైటెడ్ క్లబ్ కోశాధికారి సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించేందుకు యునైటెడ్ క్లబ్ ఎల్లప్పుడూ సహకారం అందిస్తుందని తెలిపారు. ప్రతిరోజూ యోగా సాధనను అలవాటు చేసుకుంటే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని సూచించారు. జిల్లా నలుమూలల నుంచి సుమారు 400 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా యోగా సంఘం కార్యదర్శి మునిస్వామి, వ్యాయామ ఉపాధ్యాయులు విష్ణు, గంగాధర్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# దోపిడీ కేసు ఛేదన.. ఇద్దరు నిందితుల అరెస్టు

**సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా పట్టుకున్న పోలీసులు - చోరీ సొత్తు స్వాధీనం, నిందితులకు రిమాండ్**



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి**
**(రిపబ్లిక్ న్యూస్ జూలై 15)**
కర్నూలు నగరంలో జరిగిన దోపిడీ కేసును పోలీసులు వేగంగా ఛేదించి ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి చోరీకి గురైన సొత్తును స్వాధీనం చేసుకుని న్యాయస్థానం ఎదుట హాజరుపరచగా రిమాండ్‌కు తరలించారు.
పోలీసుల వివరాల ప్రకారం, ఈ నెల 13వ తేదీన నంద్యాల జిల్లా ఆత్మకూరుకు చెందిన షఫీ హైదరాబాద్ నుంచి కర్నూలుకు వచ్చి ఆత్మకూరుకు వెళ్లేందుకు బళ్లారి చౌరస్తా వద్ద అర్ధరాత్రి సమయంలో వాహనం కోసం వేచి ఉన్నాడు. ఈ సమయంలో మద్యం మత్తులో ఉన్న ఇద్దరు యువకులు అతని వద్దకు వచ్చి డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గొడవకు దిగారు. అనంతరం అతనిపై దాడి చేసి గాయపరిచి, సెల్‌ఫోన్ ఛార్జర్, మనీ పర్స్‌లోని నగదును అపహరించి పరారయ్యారు.
బాధితుడి ఫిర్యాదు మేరకు కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలపై పోలీసులు దోపిడీ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితులను బాలాజీ నగర్‌కు చెందిన మణికుమార్, అరుణ్ కుమార్‌లుగా గుర్తించారు.
ఎస్ఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సిబ్బంది సుబ్బరాయుడు, మురళి గాలింపు చర్యలు చేపట్టి చెన్నమ్మ సర్కిల్ వద్ద నిందితులను అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి దోపిడీకి గురైన వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.
ప్రాథమిక విచారణలో నిందితులపై గతంలో కూడా పలు నేర కేసులు నమోదైనట్లు వెల్లడైంది. మణికుమార్‌పై రెండు, అరుణ్ కుమార్‌పై ఐదు కేసులు ఉన్నాయని పోలీసులు తెలిపారు. వీటిలో ఇంటి కన్నం దొంగతనాలు, మోటార్‌సైకిల్ దొంగతనాలకు సంబంధించిన కేసులు ఉన్నట్లు వెల్లడించారు.
ఈ సందర్భంగా ప్రజలు ఎక్కడైనా నేరాలు, అనుమానాస్పద వ్యక్తులు లేదా అత్యవసర పరిస్థితులు గమనించిన వెంటనే డయల్-112కు సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని కర్నూలు పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# అసాంఘిక కార్యకలాపాలపై నాల్గవ పట్టణ పోలీసుల దాడులు

**నలుగురు నిర్వాహకుల అరెస్ట్ -పిటా చట్టం కింద కేసు నమోదు- రిమాండ్‌కు తరలింపు**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 15)**
కర్నూలు నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని టైలర్స్ కాలనీలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయనే విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించి నలుగురు నిర్వాహకులను అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, సి.బెళగల్ మండలానికి చెందిన మల్లెపోగు ఏసన్న, మల్లెపోగు రాజు, అశోక్‌నగర్‌కు చెందిన అన్నెపోగు రాఘవేంద్ర, ముదుమాలగుత్తికి చెందిన పోలదాసు మాసమన్నలను అసాంఘిక కార్యకలాపాల నిర్వహణలో పాల్గొన్న వారిగా గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై ప్రివెన్షన్ ఆఫ్ ఇమ్మోరల్ ట్రాఫిక్ యాక్ట్ (పిటా) కింద కేసు నమోదు చేసినట్లు కర్నూలు నాల్గవ పట్టణ సీఐ విక్రమ్ సింహ తెలిపారు. నిందితులను న్యాయస్థానం ఎదుట హాజరుపరచగా, న్యాయమూర్తి రిమాండ్‌కు ఆదేశించినట్లు వెల్లడించారు. కేసుకు సంబంధించిన తదుపరి దర్యాప్తు కొనసాగుతోందన్నారు. తమ పరిసరాల్లో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు, నేరాలు, అనుమానాస్పద వ్యక్తుల సంచారం లేదా ప్రజలకు ఇబ్బందులు కలిగించే సంఘటనలు గమనించిన వెంటనే డయల్ 112కు సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని కర్నూలు పోలీసులు ప్రజలను కోరారు.

# విలీన గ్రామాల అభివృద్ధి పనుల్లో జాప్యానికి తావివ్వొద్దు

**: కమిషనర్ చల్లా ఓబులేసు**

**36వ వార్డులో విస్తృత పర్యటన..**

**రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాల సమస్యల పరిష్కారానికి ఆదేశాలు**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 13)**
నగరపాలక సంస్థ పరిధిలో విలీనమైన గ్రామాల అభివృద్ధి పనులను వేగవంతం చేసి, ఎలాంటి జాప్యానికి తావివ్వొద్దని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అధికారులను ఆదేశించారు. 36వ వార్డు పరిధిలోని పెద్దపాడు, ఏ.నాగులపురం, రాజీవ్ గృహకల్ప ప్రాంతాల్లో అధికారులు, స్థానిక నాయకులతో కలిసి ఆయన విస్తృతంగా పర్యటించి అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు.
ఈ సందర్భంగా సాధారణ నిధులతో పాటు కేంద్ర ప్రభుత్వ పథకాల కింద చేపట్టనున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సూచించారు. అత్యవసరంగా అవసరమైన రహదారులు, డ్రైనేజీ కాలువల నిర్మాణానికి వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. వీధి విద్యుత్ దీపాల ఏర్పాటు, దెబ్బతిన్న విద్యుత్ స్తంభాల మార్పు కోసం విద్యుత్ శాఖతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. తాగునీటి సరఫరా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.
అలాగే పారిశుద్ధ్య సిబ్బంది ఖాళీల భర్తీ, వీధి శునకాల నియంత్రణకు అవసరమైన చర్యలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. అంతకుముందు రైల్వే స్టేషన్ రోడ్, అశోక్ నగర్, వెంకటరమణ కాలనీ ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, చెత్త సేకరణ, డ్రైనేజీ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.
కమిషనర్ చల్లా ఓబులేసు మాట్లాడుతూ, విలీన గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకే తొలి ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. రహదారులు, తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి విద్యుత్ దీపాల వంటి ప్రాథమిక సదుపాయాల కల్పనలో నిర్లక్ష్యానికి ఆస్కారం ఉండకూడదన్నారు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అభివృద్ధి పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రజల నుంచి వచ్చే ప్రతి వినతిని సానుకూలంగా పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పర్యటనలో ఎంఈ గిరిరాజ్, డిఈఈ శ్రీనివాసన్, ఏఈలు ప్రవీణ్ కుమార్ రెడ్డి, జనార్ధన్, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, సానిటరీ ఇన్‌స్పెక్టర్ ఆలీం బాష, స్థానిక నాయకులు ఆర్.లోకేశ్వర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, పరమేష్ రెడ్డి, ప్రవీణ్, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి కర్నూలు జిల్లాలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో సీట్ల సంఖ్య పెంచాలి



**కర్నూలు ప్రతినిధి, జులై 15 (రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలు ఉమ్మడి జిల్లా లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో సీట్ల సంఖ్య పెంచవలెనని PSUజిల్లా అధ్యక్షులు అయ్యన్న,RSF జిల్లా అధ్యక్షులు వేటూరి రంగస్వామి,వీూా స్వామిదాస్ నాగేంద్ర కర్నూల్ లోని డిసిఓ కార్యాలయంలో విద్యార్థి సంఘ నాయకులు కలిసి కర్నూల్ నంద్యాల ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ (DCO) గీత గారిని కలిసి వినతి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ కర్నూల్ నంద్యాల ఉమ్మడి జిల్లాలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో ప్రవేశాల కోసం ప్రతి సంవత్సరం వేలాది మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకుంటున్నారు. అయితే, అందుబాటులో ఉన్న సీట్ల సంఖ్య తక్కువగా ఉండటం వల్ల అర్హత సాధించిన అనేక మంది విద్యార్థులు ప్రవేశాలు పొందలేక నిరాశ చెందుతున్నారు. పేద, మధ్యతరగతి మరియు సామాజికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలు ఎంతో కీలకమైన పాత్ర పోషిస్తున్నాయి. అందువల్ల విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆయా గురుకుల పాఠశాలల్లో సీట్ల సంఖ్యను పెంచి, అర్హులైన ప్రతి విద్యార్థికి ప్రవేశం కల్పించేలా తగిన చర్యలు తీసుకోవాలనికోరుతున్నాముఅందువల్ల ఈ వినతిని సానుకూలంగా పరిశీలించి, నంద్యాల జిల్లా పరిధిలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో సీట్ల సంఖ్యను పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని విన్నవించుకుంటున్నాం ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు కిట్టు, తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలో ఆర్వో వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎంపీ బస్తిపాటి నాగరాజు

**ఎంపీ నిధుల రూ.5 లక్షలతో ఏర్పాటు - ప్రభుత్వ బడుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్న ఎంపీ**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 15)**
జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు పేర్కొన్నారు. కర్నూలు రూరల్ మండలం పంచలింగాల గ్రామంలోని జిల్లా ఉన్నత పాఠశాలలో ఎంపీ నిధుల నుంచి రూ.5 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన నూతన ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఎంపీ నాగరాజు మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలను ఆధునికీకరించి విద్యా ప్రమాణాలను మెరుగుపరచడానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. ప్రభుత్వ బడులను ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా తీర్చిదిద్దే దిశగా మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు, ఉన్నత స్థానం సాధించగలరని పేర్కొన్న ఆయన, లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. పాఠశాలల్లో తాగునీటి వంటి ప్రాథమిక సౌకర్యాల కల్పన విద్యార్థుల ఆరోగ్యానికి ఎంతో అవసరమని అన్నారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ అమల, ఏఈ రంగస్వామి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# డ్రగ్స్‌కు దూరంగా ఉండండి జీవితానికి దగ్గరగా ఉండండి

**- కసాపురం సబ్ ఇన్స్పెక్టర్ వెంకటస్వామి**






**అనంతపురం/ గుంతకల్ జూలై 15 (రిపబ్లిక్ న్యూస్)**
అనంతపురం స్పెషల్ టీమ్ పోలీసులు మరియు కసాపురం ఎస్సై వెంకటస్వామి గారి ఆధ్వర్యంలో యువతకు డ్రగ్స్ వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పిస్తూ, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని పల్లె బాటలో ఈగల్ అనే కార్యక్రమం ను దోసలుడికి గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేస్తు మీ పరిసరాల ప్రాంతం లో గంజాయి, మరియు మత్తు పదార్థాలను ఉన్నట్టు అయితే ఐ వి ఆర్ స్ కాల్ ద్వారా మరియు 1972 ఫ్రీ కాల్ ద్వారా తెలియజేయండి అని కొనియాడారు ఈ కార్యక్రమం లో టీడీపీ పార్టీ గుంతకల్లు అసెంబ్లీ అధికారప్రతినిధి బండారి పురుషోత్తం మరియు దోసలుడికి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నాణ్యమైన పౌష్టికాహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యుడు లక్ష్మీరెడ్డి**

**అంగన్‌వాడీ కేంద్రాలు,**

**కేజీబీవీ, గురుకుల పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీ**

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు**

**ఆహార కమిషన్ సభ్యులు హెచ్చరిక**





**శ్రీ సత్యసాయి / మడకశిర, జూలై 15,(రిపబ్లిక్ న్యూస్):**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార కమిషన్ గౌరవ సభ్యులు ఇ. లక్ష్మీ రెడ్డి బుధవారం మడకశిర, రొళ్ల, అమరాపురం మండలాల్లోని పలు ప్రభుత్వ విద్యా సంస్థలు, అంగన్‌వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న రేషన్, విద్యార్థులకు, గర్భిణులకు, బాలింతలకు అందుతున్న పౌష్టికాహార నాణ్యతను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన మడకశిరలోని చిప్లేటి-2 అంగన్‌వాడీ కేంద్రం, రొళ్ల మండలంలోని కల్లురప్పం అంగన్‌వాడీ కేంద్రం, రొళ్ల కేజీబీవీ, మరియు అమరాపురం గురుకుల పాఠశాలలను సందర్శించారు.

**ఆహార పదార్థాల నాణ్యతలో ఎలాంటి రాజీ పడకూడదు**

చిప్లేటి మరియు కల్లురప్పం అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లలకు, గర్భిణులకు పంపిణీ చేస్తున్న గుడ్లు, పాలు, బాలామృతం నిల్వలను ఆయన తనిఖీ చేశారు. గర్భిణులు, బాలింతలకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ప్రతిరోజూ పౌష్టికాహారం అందించాలని, హాజరు శాతాన్ని మెరుగుపరచాలని అంగన్‌వాడీ సూపర్ వైజర్లు, కార్యకర్తలను ఆదేశించారు. ఆహార పదార్థాల నాణ్యతలో ఎలాంటి రాజీ పడకూడదని స్పష్టం చేశారు.

**తాగునీటి సౌకర్యం, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ**

రొళ్ల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం లోని వంటగది, స్టోర్ రూమ్‌లను పరిశీలించి, ఆహార పదార్థాల నిల్వలను తనిఖీ చేశారు. విద్యార్థినులకు మెనూ ప్రకారం భోజనం అందుతుందా లేదా అని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సౌకర్యం, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పాఠశాల ప్రత్యేకాధికారికి సూచించారు. అమరాపురం గురుకుల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా అమరాపురం గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతను తనిఖీ చేశారు. కూరగాయలు, నిత్యావసర సరుకులు నాణ్యమైనవి వాడాలని, వంటగది పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

**అవినీతికి పాల్పడితే అధికారులు,సిబ్బందిపై చర్యలు**

ఈ సందర్భంగా రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు ఇ. లక్ష్మీ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ, ముఖ్యంగా గర్భిణులు, బాలింతలు, పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన, సంపూర్ణ పౌష్టికాహారాన్ని అందించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఆహార ధాన్యాల పంపిణీలో గానీ, మధ్యాహ్న భోజన పథకం అమలులో గానీ ఎటువంటి నిర్లక్ష్యం వహించినా, అవినీతికి పాల్పడినా సంబంధిత అధికారులపై, సిబ్బందిపై కఠినమైన శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ పర్యటనలో డిఎస్ఓ వంశీ కృష్ణ రెడ్డి,సివిల్ సప్లైస్ డిఎం రాజు నాయక్, ఐసిడిఎస్ పిడి ప్రమీల, ఎండీఎం ఎడి వినయ్, తహశీల్దార్లు, ఐసీడీఎస్ సూపర్ వైజర్లు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వార్డెన్లు, రెవెన్యూ మరియు ఆహార సరఫరా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# హంద్రీనీవా పనులు వేగవంతం చేశాం

## రాయలసీమ అభివృద్ధిని వైసీపీ నిర్లక్ష్యం చేసిందిద -మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు

**అనంతపురం సంక్షేమం, జులై 15,(రిపబ్లిక్ న్యూస్):** రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అధికారంలోకి వచ్చిన వెంటనే హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టు పనులను వేగవంతం చేశామని మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు తెలిపారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఐదేళ్లపాటు రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులను పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వల్ల ఈ ప్రాంత రైతులు తీవ్రంగా నష్టపోయారని విమర్శించారు. బుధవారం సాయంత్రం ఎంఎస్ రాజు స్వగృహంలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు.



**రూ.4 లక్షల కోట్ల పెట్టుబడులకు మార్గం సుగమమైంది**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎంఎస్ రాజు మాట్లాడుతూ రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులపై వైఎస్సార్సీపీ నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆ పార్టీ సీనియర్ నాయకుడు సజ్జల రామకృష్ణారెడ్డి సమక్షంలో మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించిన ఎంఎస్ రాజు, ఆయన చిత్తశుద్ధితోనే వాస్తవాలను ప్రజల ముందు ఉంచారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో సాగునీటి ప్రాజెక్టులకు తగిన నిధులు కేటాయించకపోవడం వల్ల అనేక పనులు నిలిచిపోయాయని, ఈ విషయాన్ని వైఎస్సార్సీపీ నాయకులే అంగీకరించే పరిస్థితి ఏర్పడిందని వ్యాఖ్యానించారు. రాయలసీమ అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ఈ ప్రాంతానికి భారీ పెట్టుబడులను ఆకర్షించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఇప్పటికే రాయలసీమలో సుమారు రూ.4 లక్షల కోట్ల పెట్టుబడులకు మార్గం సుగమమైందని, ఈ పెట్టుబడుల ద్వారా దాదాపు రెండు లక్షల మంది యువతకు ప్రత్యక్ష, పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయని తెలిపారు.

**యువతకు ఉద్యోగాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం**

పరిశ్రమల ఏర్పాటు ద్వారా యువతకు సొంత ప్రాంతంలోనే ఉద్యోగాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధికి మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు పునాది వేయగా, అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వాటి పురోగతికి ఎనలేని కృషి చేశారని ఎంఎస్ రాజు పేర్కొన్నారు. రైతులకు సాగునీరు అందించి వ్యవసాయాన్ని బలోపేతం చేయడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గత ఐదేళ్ల వైఎస్సార్సీపీ పాలనలో రాయలసీమ ప్రాజెక్టులు పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయని, ప్రాజెక్టుల పనులు మందగించడం వల్ల వేలాది ఎకరాలకు సాగునీరు అందలేదని ఆరోపించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడంతో పాటు కొత్త అభివృద్ధి కార్యక్రమాలను కూడా వేగవంతంగా అమలు చేస్తోందన్నారు. రాయల సీమకు సాగునీరు, తాగునీరు, పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు కల్పించడంలో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని, ప్రజలు అభివృద్ధిని ప్రత్యక్షంగా గమనిస్తున్నారని ఎంఎస్ రాజు తెలిపారు. అభివృద్ధే తమ ప్రభుత్వ ధ్యేయమని, రాబోయే రోజుల్లో రాయలసీమను అన్ని రంగాల్లో ముందంజలో నిలిపేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

# భారత్ స్కౌట్స్ & గైడ్స్ రాజ్య పురస్కార్ టెస్టింగ్ క్యాంపును పరి శీలించిన కర్నూలు ఉప విద్యా శాఖాధికారి శ్రీధర్ బాబు



**ఓర్వకల్లు ప్రతినిధి, జులై 15 (రిపబ్లిక్ న్యూస్)**

నన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న 5 రోజుల రాజ్య పురస్కార్ టెస్టింగ్ క్యాంపును సందర్శించి క్యాంపులో పాల్గొంటున్న భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. వారు మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో ఇచ్చే ఒక ఉన్నతమైన ప్రామాణిక పరీక్ష మరియు పురస్కారం అని పేర్కొన్నారు. ఈ టెస్టింగ్ క్యాంపు ద్వారా లీడరషిప్ , రెస్పాన్సిబిలిటీ , ప్లానింగ్ , టీంవర్క్ , క్రమ శిక్షణ నైపుణ్యాలు పెరుగుతాయని. పర్యావరణం, ఆరోగ్యం, అంశాలలో జ్ఞానం కలిగిస్తారని భవిష్యత్తులో అదనపు ప్రయోజనాలు అనగా ఉద్యోగ/ప్రవేశ ప్రక్రియలలో, సేవా అంశాలలో గుర్తింపు ఇచ్చే చోట, రాజ్యపురస్కారం ఒక ఎడిషనల్గా ప్రయోజనం కలుగు తుందని తెలియ జేశారు. గర్ల్ చైల్డ్ డెవలప్ మెంట్ ఆఫీసర్ మాట్లాడుతూ రాజ్యపురస్కార్ అందుకోవడం ద్వారానే రాష్ట్రపతి పురస్కారానికి అర్హులవుతారని, కాబట్టి విద్యార్థులందరూ నిబద్ధతతో ప్రిపరేషన్ చేయాలనీ సూచించారు. స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మద్దులేటి, గైడ్ కెప్టెన్లు, సపోర్టింగ్ స్టాఫ్ ఉపాధ్యాయ బృందం, మెడికల్ టీం మరియు . టెస్టింగ్ క్యాంపు లీడర్ అఫ్ ది కోర్స్ శంకరమ్మ, సమన్వయ కర్త సుజన కుమారి గారు పాల్గొన్నారు

# రాజీవ్ గృహకల్పలో మౌలిక వసతులు కల్పించాలని దంభోళం శ్రీనివాసరావు డిమాండ్





**కల్లూరు ప్రతినిధి, జూలై 15 (రిపబ్లిక్ న్యూస్)** భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) కర్నూలు నగర సహాయ కార్యదర్శి దంభోళం శ్రీనివాసరావు రాజీవ్ గృహకల్ప కాలనీలో నెలకొన్న తాగునీరు, పారిశుద్ధ్యం, మురుగునీటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్‌ను కోరారు. మున్సిపల్ కమిషనర్ 36వ వార్డులోని రాజీవ్ గృహకల్ప కాలనీని సందర్శించిన సందర్భంగా, స్థానిక ప్రజలతో కలిసి దంభోళం శ్రీనివాసరావు కాలనీలోని పలు సమస్యలను ప్రత్యక్షంగా చూపించి వినతిపత్రం అందజేశారు.

కాలనీలో కొన్ని బోర్లు చెడిపోవడంతో కొన్ని బ్లాకుల ప్రజలకు తాగునీరు అందడం లేదని, వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరారు. అలాగే సెప్టిక్ ట్యాంకులు నిండిపోవడంతో మురుగు బయటకు వస్తోందని, వాటిని అత్యవసరంగా శుభ్రం చేయాలని విజ్ఞప్తి చేశారు. మురుగు కాలువల్లో చెత్త పేరుకుపోవడంతో మురుగునీరు నిలిచిపోయి, ఈగలు, దోమలు, క్రిమికీటకాలు పెరిగి డెంగ్యూ, మలేరియా, చర్మవ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని ఆయన తెలిపారు. వినతిపై స్పందించిన మున్సిపల్ కమిషనర్ కాలనీలోని సమస్యలన్నింటినీ త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్. ఆంజనేయులు, రాందాసు, చంద్ర, బన్నీ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# విజయ వంతంగా ఆర్వీఎఫ్ 13వ ఆవిర్భావ వారోత్సవాలు

## సీమ సమస్యలపై పోరాటం ఉధృతం ఆర్వీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయలసీమ రవీంద్రనాథ్.

## రాయలసీమను రతనాల సీమగా మార్చుకుందాం.! -ఆర్వీఎఫ్ సీమ జిల్లాలలో రాజీలేని పోరాటం

**ఓర్వకల్లు ప్రతినిధి, జులై 15 (రిపబ్లిక్ న్యూస్)**

రాయలసీమ ప్రాంత విద్యార్థుల , యువకుల సమస్యలపై , సీమ హక్కులకై , ఉపాధి , ఉద్యోగాల కోసం , ప్రత్యేక రాయలసీమ రాష్ట్రమే లక్ష్యంగా పోరు బాట సాగిస్తున్న ఆర్వీఎఫ్ రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ ఆవిర్భవించి 12 సంవత్సరాలు పూర్తి చేసుకొని 13 వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా ఆర్వీఎఫ్ 13వ ఆవిర్భావ వారోత్సవాలను ఓర్వకల్లు లోని ఆర్వీఎఫ్ కార్యాలయం లో కర్నూలు జిల్లా కార్యదర్శి రాజేష్ అధ్వర్యంలో ఆర్వీఎఫ్ రాష్ట్ర నేత కేక్ కట్ చేశారు. ఈ సందర్బంగా ఆర్వీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయలసీమ రవీంద్రనాథ్ , మాట్లాడుతూరాయలసీమ అస్థిత్వం కోసం , ఆత్మగౌరవం కోసం , సీమ హక్కులకై , వెనుకబాటు తనంపై పోరుబాట సాగించేందుకు 2013 సంవత్సరం జూలై 13 తేదీన నంద్యాల జిల్లా కేంద్రం నంద్యాలలో ఆర్వీఎఫ్ఆవిర్భవించిందని , ఈ 13 సంవత్సరాల కాలంలో అనేక సమస్యలపై పోరాటాలు లు చేయడం జరిగింది. ఎన్నో సమస్యల పరిష్కారానికై ఆర్వీఎఫ్ నడుం బిగించింది. రాయలసీమ జిల్లాలలో బలమైన ఉద్యమం నడిపిన ఆర్వీఎఫ్. రాయలసీమ జిల్లాలలో ఎప్పటికప్పుడు విద్యార్థి , ప్రజా సమస్యలపై పోరుబాట సాగిస్తుంది. ఈ ఆవిర్భావ వారోత్సవాలు సీమ జిల్లాలలో నూతన కమిటీలు నిర్వహించి విద్యారంగ సమస్యల పై అలాగే రాయలసీమ ప్రాంత ప్రజా సమస్యల పై గళం వినిపిస్తామని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్వీఎఫ్ , నేతలు బాలక్రిష్ణ నాయక్, సురేంద్ర , సుమాంత్ , రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ నూతన శాఖ ప్రారంభం

## ప్రజలకు మరింత మెరుగైన బ్యాంకింగ్ సేవలు అందించాలని సూచన

**అనంతపురం/గుత్తి, జూలై 15:( రిపబ్లిక్ న్యూస్)**

గుత్తి పట్టణంలో ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ నూతన శాఖను రాష్ట్ర కార్మిక సంక్షేమ శాఖ బోర్డు చైర్మన్, వెంకట శివుడు యాదవ్ బుధవారం ప్రారంభించారు. బ్యాంకు యాజమాన్యం ఆహ్వానం మేరకు జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి. జబ్బార్ మియా పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకట శివుడు యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో, ప్రజలకు ఆర్థిక సేవలు చేరువ చేయడంలో బ్యాంకులు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. నూతన శాఖ ద్వారా గుత్తి పట్టణ ప్రజలకు మరింత వేగవంతమైన, నాణ్యమైన బ్యాంకింగ్ సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్ జబ్బార్ మియా మాట్లాడుతూ డిజిటల్ బ్యాంకింగ్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వినియోగదారులకు పారదర్శకంగా, సమర్థవంతంగా సేవలు అందించాలని బ్యాంకు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.



# సిగరెట్ ధర వివాదం.. టీ స్టాల్ యజమానిపై వేడి టీతో దాడి

## ఆర్టీసీ బస్టాండ్ ఘటనలో ముగ్గురు నిందితుల అరెస్టు - రిమాండ్‌కు తరలింపు -బాధితుడికి కాలిన గాయాలు

**కర్నూలు క్రైమ్ (రిపబ్లిక్ న్యూస్ జూలై 15)**

సిగరెట్ల ధర విషయంలో జరిగిన వాగ్వాదం తీవ్ర రూపం దాల్చి టీ స్టాల్ యజమానిపై వేడి టీతో దాడి చేసిన ఘటన కర్నూలు ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ కాంప్లెక్స్‌లో చోటుచేసుకుంది. ఈ ఘటనలో ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల కథనం ప్రకారం, గోరంట్ల గ్రామానికి చెందిన నాగరాజు కర్నూలు ఆర్టీసీ బస్టాండ్ కాంప్లెక్స్‌లో టీ స్టాల్ నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ నెల 13వ తేదీ అర్ధరాత్రి సమయంలో కర్నూలు ఇందిరానగర్‌కు చెందిన ఉదయ్ కుమార్, వినోద్, నవీన్ టీ స్టాల్ వద్దకు వచ్చి టీ, సిగరెట్లు కోరారు. సిగరెట్ల ధర విషయంలో టీ స్టాల్ యజమాని నాగరాజు, నిందితుల మధ్య మాటామాటా పెరిగి ఘర్షణకు దారితీసింది. ఈ క్రమంలో నిందితులు మరుగుతున్న వేడి టీ ఉన్న పాత్రను నాగరాజుపైకి విసరడంతో అతని ఛాతి భాగంలో బొబ్బలతో కూడిన కాలిన గాయాలయ్యాయి. వెంటనే బాధితుడిని ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితులైన ఉదయ్ కుమార్, వినోద్, నవీన్‌లను అరెస్టు చేసి న్యాయస్థానం ఎదుట హాజరుపరిచారు. విచారణ అనంతరం గౌరవ న్యాయమూర్తి వారిని రిమాండ్‌కు పంపినట్లు పోలీసులు తెలిపారు.



**సంయమనం పాటించాలని పోలీసుల సూచన**

చిన్నచిన్న విషయాలకు గొడవలకు దిగకుండా ప్రజలు సంయమనంతో వ్యవహరించాలని, ఎక్కడైనా నేరాలు, ఘర్షణలు, అనుమానాస్పద వ్యక్తులు లేదా అత్యవసర పరిస్థితులు కనిపిస్తే వెంటనే డయల్-112కు సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని కర్నూలు పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# బిఆర్ఎస్ మాజీ ఎంపీటీసీ రాజు జన్మదిన వేడుకలు

**అందోల్ నియోజకవర్గ ప్రతినిధి జులై 15( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**

ఆందోల్ మండలం బి ఆర్ ఎస్ పార్టీ అక్సాన్ పల్లి మాజీ ఎంపీటీసీ సటీకే రాజు జన్మదిన జోగిపేటలో బి ఆర్ఎస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది . ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో మరెన్నో జన్మదినా లు జరుపుకోవాలని వాళ్ళు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు చాపల వెంకటేశం బీర్ల శంకర్ ఉసా నాగరాజు దాసరి దుర్గయ్య కరుణాకర్ రఫిక్ పల్లె వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు



# ఆడిట్ అధికారులకు క్షేత్రస్థాయి శిక్షణ

## అల్మాయిపేట గ్రామంలో రికార్డు నిర్వహణపై అవగాహన - గ్రామపంచాయతీలో ప్రత్యక్ష పరిశీలన






**అందోల్ ప్రతినిధి జులై 15 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**

ఇటీవల గ్రూప్ -1 ద్వారా ఆడిట్ శాఖలో నియమాకమైన నూతన అధికారులకు క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పరిపాలన రికార్డు నిర్వహణ విధానాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు మండలం ప్రత్యేక అధికారి కిషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం సిద్ధాంతపరమైన శిక్షణలో భాగంగా ముందుగా అందోల్ మండలం పరిషత్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమం సిద్ధాంతపరమైన శిక్షణతో పాటు ప్రత్యక్ష పరిశీలనకు ప్రాధాన్యతనిచ్చింది శిక్షణలో భాగంగా ముందుగా అందోల్ మండల్ పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వా రికార్డులు పైళ్ళ భద్రత కార్యాలయాల రిజిస్టర్ల ప్రభుత్వ పథకాల అమలుకు సంబంధించిన రికార్డుల నిర్వహణ విధానాలపై సమగ్ర అవగాహన కల్పించారు అడిట్ నిర్వహణలో రికార్డుల ప్రాముఖ్యత నిబంధనల ప్రకారం వాటి నిర్వహణ బాధ్యతాయుత పరిపాల నావంటి అంశాలపై అధికారులు వివరించార ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి( ఎంపీడీవో) రాజేష్ మండల పంచాయతీ అధికారి ( ఎంపీ ఓ ) రవీందర్ రెడ్డి సూపర్డెంట్ కార్యాలయ సిబ్బంది రికార్డు నిర్వహణలో అనుసరించాల్సిన విధానాలను నూతన అధికారులకు వివరించారు అనంతరం అధికారులు అల్మాయిపేట్ గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్న వివిధ రిజిస్టార్లను నగదు పుస్తకాలను ఆస్తుల నమోదు అభివృద్ధి పనులకు సంబంధించిన దస్త్రాలను తీర్మాన రిజిస్టార్ ను పరిశీలించారు గ్రామస్థాయిలో ప్రభుత్వ నిధుల వినియోగం రికార్డుల నిర్వహణలో పారదర్శకత జవాబుదారితనం వంటి అంశాలపై ప్రత్యక్ష అవగాహన పొందారు ఈ సందర్భంగా అల్మాయిపేట గ్రామ సర్పంచ్ బేగరి దుర్గాప్రసాద్ గ్రామపంచాయతీ పరిపాలన విధానాలను వివరించగా గ్రామ కార్యదర్శి నిస్సార్ అహ్మద్ రికార్డుల నిర్వాహనకు సంబంధించిన పలు అంశాలను వివరించారు మండల ప్రత్యేక అధికారి కిషన్ మాట్లాడుతూ ఆడిట్ అధికారులు క్షేత్రస్థాయి పరిపాలన వ్యవస్థపై సంపూర్ణ అవగాహన కలిగి ఉంటేనే సమర్థవంతంగా ఆడిట్ నిర్వహించగలరని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కిషన్ ఎంపీడీవో రాజేష్ ఎంపీ ఓ రవీందర్ రెడ్డి అల్మాయిపేట సర్పంచ్ బేగరి దుర్గాప్రసాద్ కార్యదర్శి నిస్సాన్ అహ్మద్ సూపర్డెంట్ మండల కార్యాలయ సిబ్బంది గ్రూప్ 1ద్వారా ఎంపికైన ఆడిట్ శాఖ శిక్షణ అధికారులు పాల్గొన్నారు ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా నూతన ఎడిట్ అధికారులకు ప్రభుత్వ కార్యాలయాల పంచాయితీలో అమలవుతున్న రికార్డు నిర్వాహణ వ్యవస్థ పై ప్రత్యక్ష అనుభవం లభించడంతో పాటు భవిష్యత్తులో బాధ్యతాయుతమైన ఆడిట్ నిర్వహణకు అవసరమైన క్షేత్రస్థాయి అవగాహన పెంపొందిందని అధికారులు తెలిపారు

# సంగారెడ్డి జిల్లా కోర్ట్ ఆవరణలో వాహనాల పార్కింగ్ స్థలాన్ని ప్రారంభించిన జిల్లా కోర్టు జడ్జి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 15 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**

సంగారెడ్డి జిల్లా కోర్టు ఆవరణలో కోర్టుకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్న సందర్భంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వాహనాల రద్దీ ఉండకుండా ప్రత్యేకంగా వాహనాలు నిలిపేందుకు స్థలాన్ని వాహనాల పార్కింగ్ కోసం ప్రారంభించడం జరిగింది . అదేవిధంగా వాహనాల పార్కింగ్ పాసులను న్యాయవాదులకు అందజేయడం జరిగింది న్యాయవాదులకు వారి యొక్క వాహనాలను పార్కు చేసే స్థలాల్లో పార్కింగ్ చేయాలి ప్రజలకు సహకరించాలని సంకల్పంతో కార్యక్రమానికి చేపట్టడం జరిగిందని సంగారెడ్డి జిల్లా కోర్ట్ జడ్జి గారు తెలపడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో న్యాయవాదులు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు



# ఆగస్టు 13లోగా మైనారిటీ హాస్టళ్ల నిర్మాణం పూర్తి చేయాలి

**నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశం**

**మైనారిటీ సంక్షేమ హాస్టల్ భవనాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**నాణ్యతతో పనులు పూర్తి చేసి భవనాలు హ్యాండోవర్ చేయాలి**

**పీఎం జెవికె కింద నిర్మిస్తున్న హాస్టళ్ల పురోగతిని సమీక్షించిన కలెక్టర్ రాజకుమారి గణియా**







**నంద్యాల బ్యూరో, జూలై 15 (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న హాస్టళ్ల పనులను వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి వినియోగానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం నంద్యాల పట్టణంలోని వైఎస్సార్ నగర్ (మూలసాగరం గ్రామం) ప్రధాన రహదారి సమీపంలో నిర్మాణంలో ఉన్న మైనారిటీ వెల్ఫేర్ హాస్టల్ భవనాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులను అడిగి పనుల పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు. 2022లో హాస్టళ్ల నిర్మాణం కోసం 4.5 ఎకరాల భూమిని కేటాయించగా, కేంద్ర ప్రభుత్వ ప్రధానమంత్రి జన వికాస్ కార్యక్రమం (పి ఎం జె వి కే) కింద వర్కింగ్ ఉమెన్ హాస్టల్, పోస్ట్ మెట్రిక్ గర్ల్స్ హాస్టల్, ప్రీ మెట్రిక్ గర్ల్స్ హాస్టల్, ప్రీ మెట్రిక్ బాయ్స్ హాస్టల్‌లతో కూడిన మొత్తం నాలుగు భవనాలు నిర్మిస్తున్నట్లు మైనారిటీ సంక్షేమ అధికారి సబిహా పర్వీన్ కలెక్టర్‌కు వివరించారు. ఒక్కో భవనం నిర్మాణానికి రూ.2.10 కోట్ల వ్యయంతో, కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు సమకూరుస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం నిర్మాణ పనులు సుమారు 90 శాతం పూర్తయ్యాయని, నీటి సరఫరా, వాష్‌రూమ్‌లు తదితర ప్రధాన పనులు పూర్తి కాగా, విద్యుత్ పనులు, పెయింటింగ్ వంటి మిగిలిన పనులు మాత్రమే కొనసాగుతున్నాయని కలెక్టర్ కు వివరించారు. మిగిలిన పనులను నెల రోజుల్లో పూర్తి చేసి భవనాలను అప్పగిస్తామని ఏపీడబ్ల్యూఏడీసీ ఇంజినీర్లు కలెక్టర్‌కు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నిర్మాణ నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా అన్ని పనులను అత్యున్నత ప్రమాణాలతో పూర్తి చేయాలని సూచించారు. మిగిలిన విద్యుత్, పెయింటింగ్, ప్రాంగణ అభివృద్ధి తదితర పనులను వేగవంతం చేసి వచ్చే నెల ఆగస్టు 13వ తేదీలోగా భవనాలను సంబంధిత శాఖకు హ్యాండోవర్ చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేలా ప్రతి అంశాన్ని పరిశీలించి పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అనంతరం హాస్టల్ సముదాయం సమీపంలో కామన్ సర్వీస్ సెంటర్ ఏర్పాటు కోసం కేటాయించిన స్థలాన్ని కూడా కలెక్టర్ పరిశీలించారు. ఆ స్థలాన్ని ప్రభుత్వ అవసరాలకు అనుగుణంగా సద్వినియోగం చేసుకునే అంశంపై సంబంధిత అధికారులు కార్యాచరణ రూపొందించాలని సూచించారు. జిల్లా రెవిన్యూ అధికారి రాము నాయక్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి లీలావతి ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఉన్నారు.

# పేరులో కిశోరం....

## వ్యక్తిత్వంలో వికాసం సమాజ సేవలోనే వెతుక్కునే యువకిశోరం మన మిద్దింటి కిషోర్ : మిత్ర బృందం



**చౌడేపల్లి ప్రతినిధి జూలై 15 రిపబ్లిక్ న్యూస్** వైసిపి రాష్ట్ర యువజన కార్యదర్శి మిద్దింటి కిషోర్ బాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం స్థానిక ఎం.ఎస్ చారిటబుల్ ట్రస్ట్ భవనం నందు వైసిపి నాయకులు కార్యకర్తల మధ్య జన్మదిన వేడుకలు అంబరాన్ని అంటాయి.బానసంచా పేల్చి తమ నాయకుడికి శుభాకాంక్షలు తెలిపారు. చిన్నతనం నుంచి సేవాభావం కలిగి ఉన్న కిషోర్ బాబు మరిన్ని పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని అంతేకాకుండా వైసీపీలో అంచెంచలుగా పదవులు అలంకరించాలని వారు ఆకర్షించారు. భారీ కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, నాగరాజు రెడ్డి,రాజేష్, హేము, ఎస్.పవన్ కుమార్, శ్రీరాం అరుణ్ కుమార్, గాజుల మోహన, పగడాల రాము,జిఆర్ఎస్ రమణ, పాల గంగిరెడ్డి ,జై చంద్ర, ప్రసాద్, హరి ,రెడ్డప్ప, అధిక సంఖ్యలో వైసిపి నాయకులు కార్యకర్తలు మిద్దింటి అభిమానులు పాల్గొన్నారు.

# అలుపెరుగని పోరాటయోధుడు ముద్రగడ పద్మనాభం

## ముద్రగడ గారి నిబద్ధత, పోరాటం స్ఫూర్తిదాయకం -వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

## ముద్రగడ మృతికి సంతాపం తెలిపిన వైయస్సార్ సీపీ శ్రేణులు





**అనంతపురం ప్రతినిధి, జులై 15, ( రిపబ్లిక్ న్యూస్):** కాపు ఉద్యమ నేత, వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రివర్యులు ముద్రగడ పద్మనాభం గారి మృతికి సంతాపంగా అనంతపురము లోని హెచ్ ఎల్ సీ కాలనీ లో ఉన్న వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం నందు పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, శింగణమల నియోజకవర్గ సమన్వయకర్త సాకే శైలజానాథ్ లు పార్టీ శ్రేణులతో కలసి పద్మనాభం గారి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముద్రగడ పద్మనాభం గారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షింస్తూ కాసేపు మౌనం పాటించారు.

**వెనుకడుగు వేయకుండా ధైర్యంగా నిలబడిన వ్యక్తి ముద్రగడ**

ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ముద్రగడ పద్మనాభం గారి నిబద్ధత, ఉద్యమ స్ఫూర్తి ఎప్పటికీ స్ఫూర్తిదాయకమన్నారు. ముద్రగడ గారు ఎమ్మెల్యేగా, ఎంపీగా, మంత్రిగా పని చేసి ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసారన్నారు. ఆయన చూపిన నిబద్ధత, ఉద్యమ స్ఫూర్తి ఎప్పటికీ స్ఫూర్తిదాయకమన్నారు. వెనుకబడిన వర్గాల కోసం, కాపుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసాడని గుర్తు చేశారు. ప్రభుత్వాలు అతన్ని అణచివేయాలని చూసిన వెనుకడుగు వేయకుండా ధైర్యంగా నిలబడిన వ్యక్తి ముద్రగడ పద్మనాభం అని కొనియాడారు. ముద్రగడ మరణం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి,మరీ ముఖ్యంగా కాపు సామాజిక వర్గానికి తీరనిలోటు అని, ఆయన ఆశయాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కొనసాగిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు నేతలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షం లేనందువలన మొలసిన పత్తి కంది పొలం వాడు పడుతున్నాయి

## ఎండలు ఎక్కువగా ఉండడంతో మొలచిన ప్రతి పంట ఎండిపోతుంది

## మా రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి





**ఓర్వకల్ ప్రతినిధి, జులై 15 (రిపబ్లిక్ న్యూస్)** ఓర్వకల్ మండలం శకునాల గ్రామంలో శ్రీనివాసులు అనే రైతు మూడు ఎకరాలు పత్తి పంట నాటినాడు వర్షం లేనందువలన 30% మొలిసింది మిగతా విత్తనాలు వర్షం లేనందువలన 70% మల్చలేదు రైతు ఒక ఎకరానికి పెట్టుబడి దాదాపుగా 15000 వేల నుంచి 22 వేల వరకు పెట్టుబడి వస్తుందని రైతు వాపోతున్నాడు, వర్షాలు లేనందువలన ప్రభుత్వమే నా లాంటి రైతులు మా శకునాల గ్రామంలో చాలామంది ఉన్నారు, ప్రతి రైతు పరిస్థితి ఇలాగనే ఉంటుంది, కాబట్టి మాకు ప్రభుత్వమే ఆదుకోవాలని రైతు మాట్లాడారు, పత్తి కందులు మొదలగు పంటలు అన్ని పంటలు వర్షం లేనందువలన మొల్చడం లేదు,శకునాల గ్రామంలో గొర్రెల కాపరి తలమడుగు వెంకటస్వామి మాట్లాడుతూ ఈ కాలం వచ్చేసరికి వర్షాలు బాగా పడుతూ ఉండేది, కానీ ఈ సంవత్సరం వర్షాలు లేక గొర్లకు మేత లేక నీళ్ళు లేక చాలా ఇబ్బంది పడుతున్నాం, గొర్లకు నీలు తాపాలి అంటే బోరు దగ్గరికి వెళ్లి బోరు వేసుకొని నీళ్లు వదిలితే అప్పుడు నీళ్ళు తాగుతున్నాయి, వర్షం లేనందువలన ఒక గొర్రెలే కాదు రైతులు కూడా చాలా ఇబ్బంది పడుతున్నారని వెంకటస్వామి చెప్పారు, రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని అన్నారు, నేను గొర్ల పొలాలు మొత్తం తిరుగుతాము ఏ పొలం చూసినకానీ ఏ పంట కూడా సరిగా మొలవలేదు ఎందుకంటే వర్షాలు లేనందువలన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి

# బొప్పాయి రైతులకు 25 రూపాయలు గిట్టుబాటు ధరను కొనసాగించాలి

**సిఐటియు, రైతు సంఘం డిమాండ్.**



**రైల్వేకోడూరు జూలై 15 రిపబ్లిక్ న్యూస్.** రైల్వే కోడూరు నియోజకవర్గంలో బొప్పాయి రైతులు 12000 ఎకరాల్లో సాగు చేస్తున్నారని, 25 రూపాయల గిట్టుబాటు ధరను బొప్పాయి రైతులకు కొనసాగించాలని సిఐటియు రాష్ట్రకౌన్సిల్ సభ్యుడు సిహెచ్ చంద్రశేఖర్, రాష్ట్ర వ్యవసాయ సంఘం రైల్వేకోడూరు మండల నాయకుడు లింగాల యానా దయ్య డిమాండ్ చేశారు, ఒక్కొక్క మొక్క మొలక 35 రూపాయలతో రైతులు కొనుగోలు చేశారని నాణ్యమైన విత్తనం లేక, పంట దిగుబడి తగ్గిందని, ధర 25 రూపాయల నుండి, వ్యాపారస్తులు 20 రూపాయలకు తగ్గించారని, సిఐటియు రాష్ట్ర నాయకులు, సిహెచ్ చంద్రశేఖర్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల నాయకులు, లింగాల యానాదయ్య, ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ, గత సంవత్సరం, తైవాన్ విత్తనం 10 పన్నెండు రూపాయలతో, కొనుగోలు చేశారని, నేడు నాణ్యమైన తైవాన్ విత్తనం దొరకకపోవడంతో, వ్యాపారస్తులపై ఆధారపడిన రైతులు,186, 786, రకాలు ఒక మొలక 35 రూపాయలతో కొనుగోలు చేశారని, పంట దిగుబడు తగ్గిందని, ఎరువులు, కూలీలు, ట్రాన్స్పోర్ట్ ఖర్చులు పెరిగాయి అన్నారు.రైతులు పెట్టిన పెట్టుబడి గతం కంటే రెట్టింపులో ఉందని. ప్రారంభ ధర మొదట్లో కిలో 25 రూపాయలు ఉన్నదాన్ని, 22 కి, నేడు 20కి బయట ప్రాంతాల నుంచి వచ్చిన, వ్యాపారస్తులుసిండికేట్ఐ ధర తగ్గించారన్నారు. ప్రభుత్వం కలెక్టర్ జోక్యం చేసుకొని. రైతులకు గిట్టుబాటు ధర 25 రూపాయలు నిర్ణయించి కొనసాగించాలన్నారు. మరోపక్క మామిడికాయ రైతులు తోతాపురికి ఫ్యాక్టరీ యజమానులు, గిట్టుబాటు ధర లేక మామిడి తోటలు తొలగించి బొప్పాయి, అరటి పైన మొగ్గు చూపుతున్నారని , తెలిపారు. దీనికి కూడా గిట్టుబాటు ధర లేకుంటే రైతులతో కలసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# ఘనంగా వరల్డ్ యూత్ స్కిల్స్ డే వేడుకలు




**అవుకు, జూలై 15 రిపబ్లిక్ న్యూస్ :** స్థానిక ఏపీ మోడల్ స్కూల్, అవుకులో ఈరోజు వృత్తి విద్య విభాగం ఆధ్వర్యంలో వరల్డ్ యూత్ స్కిల్స్ డే2026 వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ హేమీమా గారు, వైస్ ప్రిన్సిపాల్ మునీంద్ర గారు ముఖ్య అతిథులుగా హాజరై, నిర్వహించిన వివిధ నైపుణ్య ఆధారిత పోటీలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రస్తుత పోటీ ప్రపంచంలో యువత విద్యతో పాటు వివిధ నైపుణ్యాలను (స్కిల్స్) అభివృద్ధి చేసుకోవడం ఎంతో అవసరమని, అలాంటి నైపుణ్యాలు భవిష్యత్తులో ఉపాధి అవకాశాలతో పాటు నిజ జీవితంలోనూ ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉత్తర్వుల మేరకు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమాన్ని పాఠశాల వృత్తి విద్య ఉపాధ్యాయులు నరేంద్ర మరియు హుస్సేన్ వలి సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సిమెంట్ పరిశ్రమను కొనసాగించాలి

**కార్మికుల ఉద్యోగాలకు భద్రత కల్పించాలి**

**భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయాలి**

**మూసివేత నోటీసుపై సమగ్ర విచారణ జరిపించాలని**

**జిల్లా కలెక్టర్‌కు సీఐటీయూ వినతి**



**అనంతపురం కలెక్టరేట్, జూలై 15,(రిపబ్లిక్ న్యూస్):** తాడిపత్రి మండలం తలారిచెరువు గ్రామంలోని అదానీ (పూర్వం పెన్నా) సిమెంట్ పరిశ్రమ మూసివేతను వ్యతిరేకిస్తూ, పరిశ్రమను యథావిధిగా కొనసాగించాలని, కార్మికుల ఉద్యోగాలకు పూర్తి భద్రత కల్పించాలని, భూములు కోల్పోయిన రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కాపాడాలని కోరుతూ సీఐటీయూ నాయకులు ఈరోజు అనంతపురం జిల్లా కలెక్టర్‌కు సమగ్ర వినతిపత్రాన్ని అందజేశారు.

**పరిశ్రమ వస్తే పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుంది**

ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ నాగేంద్ర కుమార్ జిల్లా అధ్యక్షులు ఆర్ వి నాయుడు మాట్లాడుతూ పరిశ్రమ స్థాపన సమయంలో ఈ ప్రాంత రైతులకు, స్థానిక యువతకు, ప్రజలకు అనేక హామీలు ఇవ్వబడ్డాయని గుర్తు చేశారు. పరిశ్రమ వస్తే తాడిపత్రి ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందని, భూములు కోల్పోయిన కుటుంబాలకు ఉపాధి కల్పిస్తామని, స్థానిక యువతకు ప్రాధాన్యత ఇస్తామని, ప్రత్యక్షంగాపరోక్షంగా వేలాది మందికి జీవనోపాధి లభిస్తుందని చెప్పి రైతుల నుంచి భూములు సేకరించారని పేర్కొన్నారు.నేడు అదే పరిశ్రమను మూసివేసే పరిస్థితి ఏర్పడటం ఆందోళనకరమని, దీనివల్ల కార్మికులు, రైతులు, స్థానిక వ్యాపారులు, రవాణా కార్మికులు, చిన్న వ్యాపారులు, నిరుద్యోగ యువతతో పాటు మొత్తం ప్రాంత ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింటుందని తెలిపారు.

**మూసివేత కారణంగా వందలాది కార్మికుల భవిష్యత్తు ప్రశ్నార్థకం**

ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుతం మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి తాడిపత్రి అభివృద్ధి గురించి తరచూ మాట్లాడుతున్నారని, పరిశ్రమ స్థాపన సమయంలో కూడా అభివృద్ధి, ఉపాధి అంశాలపై బహిరంగంగా మద్దతు తెలిపారని గుర్తు చేశారు. అలాంటి పరిస్థితిలో నేడు పరిశ్రమ మూసివేత కారణంగా వందలాది కార్మికులు, రైతు కుటుంబాలు, స్థానిక ప్రజల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిన ఈ సమయంలో తన వైఖరిని ప్రజలకు స్పష్టం చేయాలని కోరారు.అదేవిధంగా, రాజకీయ భేదాలకు అతీతంగా జిల్లా ప్రజాప్రతినిధులు, అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, ప్రజాస్వామ్య శక్తులు ముందుకు వచ్చి పరిశ్రమను కాపాడేందుకు ఉమ్మడిగా పోరాడాలని పిలుపునిచ్చారు.

ప్రభుత్వం, యాజమాన్యం తక్షణమే స్పందించి పరిశ్రమను కొనసాగించే చర్యలు తీసుకోకపోతే కార్మికులు, రైతులు, నిరుద్యోగ యువత, ప్రజలను ఐక్యం చేసి దశలవారీగా ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆర్.వి. నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. నాగేంద్ర కుమార్, తాడిపత్రి పట్టణ అధ్యక్షులు ఎస్. ఉమా గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన పిఆర్సి ఆరు డిఏ లను తక్షణమే ప్రకటించాలి- తపస్ జిల్లా శాఖ డిమాండ్





**రాయికల్ పట్టణం జూలై 15( రిపబ్లిక్ న్యూస్)**
తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జగిత్యాల జిల్లా రాయికల్ శాఖ ఉద్యోగ ఉపాధ్యాయులకు న్యాయబద్ధంగా రావలసిన పిఆర్సి మరియు ఆరు పెండింగ్ల డిఏ ల పై జగిత్యాల కలెక్టరేట్ ఆఫీస్ ముందర ధర్నా నిర్వహించారు .దీనిలో భాగంగా తపస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు బోయినపల్లి ప్రసాద్ రావు మాట్లాడుతూ మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న ఆరు డిఏలు మరియు అమలు పరచవలసిన పిఆర్సి రిపోర్టును గౌరవ ముఖ్యమంత్రి వెంటనే తెప్పించుకుని 51% ఫిట్మెంట్తో తక్షణమే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రధాన కార్యదర్శి కొక్కుల రాజేష్ మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు ఆర్థిక నష్టం జరుగుతున్నందున ప్రజా సంక్షేమం ను కాంక్షిస్తున్న ముఖ్యమంత్రి ఆ సంక్షేమ ఫలాలను ప్రజలకు అందవేస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయులకు వెంటనే రావాల్సిన పిఆర్సి మరియు డీఏలను ఇవ్వాలని కోరినారు. ఈ సందర్భంగా ధర్నాకు సంఘీభావంగా విచ్చేసిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంత మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పట్ల చిత్తశుద్ధితో వ్యవహరించి ముఖ్యమంత్రి వారికి రావలసిన న్యాయబద్ధమైన డిమాండ్ పట్ల సానుకూలంగా వ్యవహరించి పాఠశాలల బలోపేతానికి తోడ్పడాలని సూచించినారు. రాష్ట్ర నాయకులు భోనగిరి దేవయ్య, ఎలిగేటి రాజేంద్రప్రసాద్, మల్లులావు, చెరుకు మహేశ్వర శర్మ, గుడిసె పూర్ణ చందర్ అందే శివప్రసాద్, జిల్లా ఆర్థిక కార్యదర్శి నాగమల్ల రమేష్, మహిళా కన్వీనర్ భాగ్యలక్ష్మి, రమాదేవి, రేణుక రాయికల్ మండల ప్రధాన కార్యదర్శి పురె రమేష్ లు మాట్లాడుతూ, 2003 డీఎస్సీ వారికి సిపిఎస్ రద్దు చేసి ఓ పి ఎస్ అమలు పరచాలని, కేజీబీవీ సమగ్ర శిక్ష ఉద్యోగుల మరియు మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని, 317 బాధితుల కు సత్వరం న్యాయం చేయాలని, టెట్ 2010కి ముందు నియమితులైన ఉపాధ్యాయులను మినహాయించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని 20 మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మరియు పెన్షనర్స్ సంఘ అధ్యక్షులు ఆయిల్ లేని నరేందర్ రావు, మహిపాల్ రెడ్డి, అశోక్ రావు, సత్యనారాయణ మరియు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘ సభ్యులు శ్రీనివాసరావు, తీగల శ్రీనివాస్, జొన్నల పూర్ణచందర్, లీలన్ కుమార్, ప్రాథమిక సభ్యులు, ధర్నాకు సంఘీభావంగా ఆర్ యు పి పి అధ్యక్షులు వేల్పుల స్వామి ,టిజియుయస్ నునావత్ రాజు ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొని తమ యొక్క సంఘీభావాన్ని తెలియపరిచారు.

# జహీరాబాద్‌లో టీ వై జె ఎఫ్ ఐడీ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా







**సంగారెడ్డి జులై 15 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీ వై జె ఎఫ్) యూనియన్ ఆధ్వర్యంలో జహీరాబాద్ నియోజకవర్గ జర్నలిస్టులకు ఐడీ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జహీరాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు జానారెడ్డి, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో, టీ వై జె ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జితేందర్ రావు తనుగుల ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహబూబ్ ముఖ్య అతిథిగా హాజరై జర్నలిస్టులకు ఐడీ కార్డులను పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా షేక్ మహబూబ్ మాట్లాడుతూ, జర్నలిస్టుల సంక్షేమమే టీ వై జె ఎఫ్ ప్రధాన లక్ష్యమని, రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులను సంఘటితం చేస్తూ వారి హక్కుల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్ యూనుస్, మున్సిపల్ కమిషనర్ ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రామన్న, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ రాజేశ్వర్, టీ వై జె ఎఫ్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కామగళ్ల నరేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంతోష్ కుమార్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ అబుబకర్, ఎన్ఎస్ ఛానల్ ఎండీ నర్సింలు, ఎడిటర్ శ్రీనివాస్, సంగారెడ్డి జిల్లా టీ వై జె ఎఫ్ జిల్లా సభ్యురాలు సంగీత, ఎగ్జిక్యూటివ్ సభ్యుడు ప్రవీణ్ కుమార్, అందోల్ నియోజకవర్గ అధ్యక్షుడు రాజు, జహీరాబాద్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు వీరేశం, సభ్యులు మహమ్మద్ సర్దార్ అలీ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ మండల ఎంఈఓ మానయ్య ను సస్పెండ్ చేయాలి

## పీ డీ ఎస్ యు డిమాండ్ -ఎండి ఇస్మాయిల్ పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు

**సంగారెడ్డి పతినిధి జులై 15 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘంపి డి ఎస్ యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జహీరాబాద్ పట్టణంలో ఎలాంటి గుర్తింపు లేకుండా భృంగి లిఊలిఇంటర్నేషనల్ స్కూల్ నడుపుతున్నారు పలుమార్లు జహీరాబాద్ మండల ఎంఈఓ మానయ్య గారికి వినతి పత్రం ఇచ్చిన పట్టించుకోవడంలేదని యజమాన్యాలకు తొత్తుగా మారి విద్యార్థుల జీవితాలను నాశనం చేయాలని చెప్తున్న ఎంఈఓ ను సస్పెండ్ చేయాలని డిఆర్ఓ పాండు గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ఇస్మాయిల్ మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులు లేకుండా ఎలాంటి గుర్తింపు లేకుండా ప్రభుత్వ నియమ నిబంధనలు ఏం పాటించకుండా ఫైర్ సేఫ్టీ లేకుండా గ్రౌండ్ సైకిల్ స్టాండ్ పార్కింగ్ స్థలం లేకుండా ఇంటర్నేషనల్ స్కూల్ గుర్తింపు రావాలంటే స్టేట్ గవర్నమెంట్ అండర్ లో కనీసం ఒక



ఫైవ్ ఇయర్స్ అన్న స్కూల్ నడపాలి కానీ ఇవేం పట్టించుకోకుండా డైరెక్ట్ గా ఇంటర్నేషనల్ పేరుతో ఒక పక్కన ప్రజల్ని విద్యార్థులను మోసం చేస్తూ విచ్చలవిడిగా ప్రచారం నిర్వహించి అడ్మిషన్లు తీసుకుంటున్న
భృంగి టఊలిఇంటర్నేషనల్ స్కూల్ ప్రభుత్వ నుండి ఎలాంటి అనుమతులు లేకుండా తమ ఇష్టానుసారంగా అడ్మిషన్లు తీసుకొని విద్యార్థుల జీవితాలను ఆగం చేయాలని చూస్తున్నారు, చర్యలు తీసుకోవడం లేదు. అని జహీరాబాద్ మండలంలో విద్యను పూర్తిగా వ్యాపార మయంగా చేసిన జహీరాబాద్ మండల ఎంఈఓ మాత్రం దున్నపోతు మీద వర్షం పడ్డట్టు వ్యవహరించడం అంతేకాకుండా యజమాన్యాలకు తొత్తుగా మారిన ఎంఈఓ నీ తక్షణమే సస్పెండ్ చేయాలని గుర్తింపు లేకుండా నడుస్తున్న
స్కూల్ ల యజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి విద్యార్థుల భవిష్యత్తును అంతేకాకుండా విద్యార్థులకు తగిన న్యాయం చేసే విధంగా అధికారులు ఉండాలి కానీ విద్యార్థుల జీవితాలు నాశనం అయ్యేలా కేవలం లాభం వచ్చే విధంగా ఎంఈఓ తయారు కావడం దురదృష్టకరం తక్షణమేయు సస్పెండ్ చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు సంసిద్ధం అవుతామని అన్నారు ఈ కార్యక్రమంలో పీ డీ ఎస్ యు డివిజన్ నాయకులు కార్తీక్ ,సాయి ఈశ్వర్, జస్వంత్ ,వరుణ్, అనిల్, తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలో క్రీడా స్ఫూర్తి ప్రతిభంబించేలా క్రీడా పోటీలు నిర్వహణ

## ఎస్ జి ఎఫ్ వెబ్సైట్ పోర్టల్ ఆవిష్కరణ

**మెదక్ జిల్లా ప్రతినిధి జులై 15( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
సెప్టెంబర్ మొదటి వారంలో జిల్లా స్థాయి క్రీడా పోటీలు వ్యాయామ ఉపాధ్యాయులు సమన్వయంతో విజయవంతంగా క్రీడా పోటీలు నిర్వహణ
జిల్లాలో క్రీడా స్ఫూర్తి ప్రతిభంభించేలా సెప్టెంబర్ మొదటి వారంలో జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహణకు వ్యాయామ ఉపాధ్యాయుల సమన్వయం చాలా అవసరమని అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు.
జిల్లా విద్యాధికారి అధ్యక్షతన బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లాలోని పీడీలు, పీఈటీలతో సమన్వయ కమిటీ సమావేశానికి జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, యువజన క్రీడల నిర్వహణ అధికారి రమేష్, ఏ ఎం ఓ సుదర్శన్ మూర్తి సంబంధిత పీడీలు, పీఈటీల తో అదనపు కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు .ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ,ఆగస్టు 25వ తేదీలోపు మండల స్థాయి క్రీడా పోటీలను పూర్తి చేయాలని, అనంతరం సెప్టెంబర్ మొదటి వారం నుంచి జిల్లా స్థాయి క్రీడా పోటీలు ప్రారంభమవుతాయని తెలిపారు. పోటీల నిర్వహణలో నాణ్యత, సమయపాలనకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. క్రీడాకారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసిపకడ్బందీగా క్రీడా






పోటీలను నిర్వహించాలని అధికారులకు సూచించారు. అలాగే, రాష్ట్రస్థాయికి ఎంపికైన ఎస్ జి ఎఫ్ క్రీడాకారులకు డ్రెస్సులు అందించే విషయాన్ని జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లి అవసరమైన చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎస్ జి ఎఫ్ వెబ్సైట్ పోర్టల్ ను ఆవిష్కరించారు . ఈ ఆన్లైన్ వెబ్ పోర్టల్ లో. క్రీడాకారులకు సంబంధించిన కీలక సమాచారాలతో పాటు గతంలో మెదక్ జిల్లా నుండి ప్రతిభావంతులైన క్రీడాకారుల వివరాలు జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి, పథకాలకు సంబంధించిన సమగ్ర సమాచారం లభ్యమవుతుందన్నారు. క్రీడాకారులు వారికి నైపుణ్యం గల పాటలలో ప్రతిభ కనబరచడానికి ఈ పోర్టల్ ఒక వేదికగా నిలుస్తుందన్నారు. అంతకుముందు జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య (ఎస్ జి ఎఫ్ ) కార్యనిర్వాహక కార్యదర్శి ఆర్. నాగరాజు మాట్లాడుతూ, గత విద్యా సంవత్సరంలో జిల్లా స్థాయి క్రీడా పోటీలలో 4,150 మంది బాలబాలికలు వివిధ క్రీడాంశాలలో పాల్గొన్నారని తెలిపారు. వారిలో 192 మంది రాష్ట్రస్థాయికి, 16 మంది జాతీయస్థాయికి ఎంపికై జిల్లాకు గుర్తింపు తీసుకొచ్చారని వివరించారు.
ఈ కార్యక్రమంలో అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీ సుదర్శనమూర్తి, పీటీల సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు శ్రీ ఎస్. నాగరాజు, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి మధు, శ్రీధర్ రెడ్డి మాధవరెడ్డి, శ్యామ్, రూపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల ఆవరణలో పిచ్చిమొక్కలు తీసివేసి పూల చెట్లను నాటిన ఇటిక్యాల మోడల్ స్కూల్ విద్యార్థులు





**రాయికల్ పట్టణం జూలై,15 ( రిపబ్లిక్ న్యూస్)**తెలంగాణ మోడల్ స్కూల్ ఇటిక్యాల నందు స్వచ్ఛ భారత్ పాఠశాల కార్యక్రమం స్కౌట్ అండ్ గైడ్ విద్యార్థులచే నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణ, ఆటస్థలం లోని పిచ్చి మొక్కలు మరియు చెత్తను తీసి వేసారు అలాగే పూల మొక్కలు నాటడం జరిగిందీ ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పూదరి నరశయ్య మాట్లాడుతూ ప్రతి వారం పాఠశాల యందు స్కౌట్ విద్యార్థుల సహకారశితో పాఠశాల ఆవరణ, ఆట స్థలం పరిశుభ్రం ఉండేటట్లు కార్యక్రమాలు చేస్తూ ఉంటామని చెప్పారు ఈ కార్యక్రమంలో గైడ్ టీచర్ శ్రీలత మరియు స్కౌట్ మాస్టర్ కిషోర్ కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు ప్రతి ఒక్కరూ ఇంటిలో పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రశీగా ఉంచుకోవాలని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నరసయ్య అన్నారు

# భూపతిపూర్ ఎనిమిదవ వార్డు తాగునీటి కొరత తీర్చండి అని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు వినతిపత్రం



**రాయికల్ పట్టణం జూలై,15( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామంలోని 8వ వార్డు ఎస్సీ కాలనీలో త్రాగునీటి కొరత మరియు డ్రైనేజీ సమస్య వల్ల వర్షపు నీటి నిల్వ కారణంగా డ్రైనేజీల నిర్వహణ సరిగా లేక ఇండ్ల లోపలికి వర్షపు నీటితోపాటు మురికినీరు రావడం వల్ల కాలనీ వాసులు ఆందోళన చెందుతున్నారనీ వర్షాభావ పరిస్థితుల్లో భూగర్భ జలాలు అడుగంటి త్రాగునీటి సమస్య ఎక్కువగా ఉండడంతో ఎనిమిదవ వార్డ్ మెంబర్ నలువాల రాము కాలనీవాసులు డా సంజయ్ కుమార్ ఎమ్మెల్యేకు సమస్యను తీర్చాలని వినతి పత్రాశీ అందజేశారు. ప్రస్తుతానికి మినీవాటర్ ట్యాంక్ ఏర్పాటు చేసి త్రాగునీటి సమస్య తీర్చమని వార్డు మెంబర్ కోరడం జరిగింది. ఈ సందర్భంగా సమస్యలపై వెంటనే స్పందించాలని కోరగ దానికి సానుకూలంగా స్పందించి వెంటనే అమలు చేస్తానని మాట ఇవ్వడం జరిగింది 8 వ వార్డు మెంబర్ నలువాల రాము కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కట్కూరి అజయ్ బొల్లి దినేశ్ మారంపెల్లి లక్ష్మీ నారాయణ కాలనీవాసులు పాల్గొన్నారు.

# తెలంగాణ రక్షణ సేన సంగారెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జిగా కలబ్‌గూర్ దయాకర్ రెడ్డి నియామకం



**సంగారెడ్డి నియోజకవర్గ ప్రతినిధి జులై 15 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**
తెలంగాణ రక్షణ సేన (టీ ఆర్ ఎస్ ) పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసి, ప్రజా సమస్యలపై సమర్థవంతంగా పోరాటం చేయాలనే లక్ష్యంతో పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత కలబ్‌గూర్ దయాకర్ రెడ్డి సంగారెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జిగా నియమించారు.
ఈ సందర్భంగా కలబ్‌గూర్ దయాకర్ రెడ్డి మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి కీలక బాధ్యతను అప్పగించిన పార్టీ అధినేత్రి శ్రీమతి కల్వకుంట్ల కవిత గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, కార్యకర్తలను సమన్వయం చేయడం, సంగారెడ్డి నియోజకవర్గంలో గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతూ, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ రక్షణ సేన ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తానని ఆయన తెలిపారు.ఈ నియామకాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు

# పదవ వార్డ్ కౌన్సిలర్ పట్లోళ్ల రేఖ ప్రవీణ్ ఆధ్వర్యంలో ఎస్ ఐ ఆర్ పత్రాల స్వీకరణ

## ఎస్ ఐ ఆర్ ప్రక్రియ వేగవంతం చేయాలి

## ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఎస్ ఐ ఆర్ ఫామ్ నింపి ఇవ్వాలి

**అందోల్ ప్రతినిధి జులై 15( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
ఆందోల్ నియోజకవర్గం లోని జోగిపేట మున్సిపాలిటీ 10వ వార్డులో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఎన్యూమరేషన్ పత్రాల స్వీకరణ చేపట్టారు. కౌన్సిలర్ పట్లోళ్ల రేఖ ప్రవీణ్, బీఎల్ఓ సుమిత్ర బీఎల్ఏ మోదిని రాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పట్లోళ్ల రేఖ ప్రవీణ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎస్ ఐ ఆర్ ఫామ్ తప్పకుండా నింపి ఇవ్వాలి లేదంటే వారి ఓటు గల్లంతు అవుతుందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పట్లోళ్ల ప్రవీణ్, నాయకులు, మదరి నాగరాజ్ కాలినివాసుల నుండి ఎన్యూమరేషన్ పత్రాలను స్వీకరించడం జరిగింది ఇంకా ఎవరైనా పత్రాలు ఇవ్వని వాళ్ళు ఉంటే మన గల్లీలోని బి ఎల్ ఓ మరియు మన కౌన్సిలర్ కు అందజేయగలరు



# అల్మాయిపేట గ్రామంలో వర్షాలు పడాలని గ్రామంలో ఉన్న హనుమాన్ ఆలయంలో శివలింగానికి జలాభిషేకం





**అందోల్ నియోజకవర్గ ప్రతినిధి జులై 15 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**
సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలం అల్మాయిపేట గ్రామంలో బుధవారం ఉదయం 8 గంటల సమయంలో గ్రామ పెద్దల సమక్షంలో భక్తిశ్రద్ధలతో వర్షాలు పడక పంటలకు ఇబ్బందిగా ఉండడంతో వానదేవుడు కరుణించి వర్షాలు కురవాలని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని గ్రామంలో ఉన్న హనుమాన్ ఆలయంలో శివలింగానికి జలాభిషేకం చేయడం భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామంలో ఉన్న చిన్న పెద్దలు వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయడం జరిగింది

# నంద్యాలలో రాష్ట్రస్థాయి చెస్ పోటీలు

**జూలై 18,19వ తేదీలలో వేదిక: ఎస్ బి ఐ కాలనీ లో ఉన్న రామకృష్ణ పిజి కళాశాల**



రాష్ట్రస్థాయి చెస్ పోటీల వివరాలు తెలుపుతున్న జిల్లా చెస్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ రవి కృష్ణ, రామసుబ్బారెడ్డి.

**నంద్యాల జూలై 15(రిపబ్లిక్ న్యూస్**

ఆంధ్రప్రదేశ్ చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, నంద్యాల జిల్లా సంఘం నిర్వహణలో ఈనెల 18, 19వ తేదీలలో నంద్యాల ఎస్బిఐ కాలనీలో ఉన్న రామకృష్ణ పిజి కళాశాలలో రాష్ట్రస్థాయి సీనియర్ చెస్ పోటీలు నిర్వహిస్తున్నామని నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షుడు డాక్టర్ రవి కృష్ణ, కార్యదర్శి రామ సుబ్బా రెడ్డి ఒక ప్రకటన లో తెలిపారు. రాష్ట్రం లోని అన్ని జిల్లాల నుండి ఎంపికైన క్రీడాకారులు పాల్గొంటున్నారు. నంద్యాలలో జరుగుతున్న సీనియర్ చెస్ పోటీలలో విజేతలుగా నిలిచిన వారు జాతీయ స్థాయి పోటీలలో ఆంధ్రప్రదేశ్ తరపున పాల్గొంటారు. నంద్యాలలో జరగనున్న రాష్ట్రస్థాయి సీనియర్ చెస్ పోటీలలో,ఆసక్తి ఉన్న చెస్ క్రీడాకారులు పాల్గొనాలని ఆహ్వానించారు. ఏపీ చెస్ వెబ్సైట్ ద్వారా క్రీడాకారులు ఈనెల 17 వ తేదీ సాయంత్రం లోపు ఎంట్రీలు నమోదు చేసుకోవచ్చు. ఇతర వివరాలకు 9010451585 నెంబర్ ను సంప్రదించాలి.

# పర్యావరణ పరిరక్షణపై కరపత్రాలు విడుదల





**నంద్యాల జులై 15( రిపబ్లిక్ న్యూస్) :**

సూర్య సేన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా కళాశాల విద్యార్థులకు పర్యావరణం పై బుధవారం అవగాహన కల్పించి కరపత్రాలను విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ న్యాయవాది రామచంద్ర రావు , వెలాసిటీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస రెడ్డి మరియు సూర్య సేన చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ సమాజంలో రోజురోజుకు కాలుష్యం విపరీతంగా పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు తమ అవసరాల కోసం విపరీతంగా చెట్లను నరికి వేస్తున్నారని వాటి స్థానంలో మొక్కలను పెంచడం లేదని తద్వారా పర్యావరణంలో అనేక మార్పులు సంభవిస్తున్నాయని హెచ్చరికలు జారీ చేశారు. ఇకనైనా ప్రజలు చెట్ల పెంపకం పై బాధ్యత వహించి ప్రకృతిని కాపాడాలని తెలియజేశారు. అలాగే ప్లాస్టిక్ వాడకం వల్ల క్యాన్సర్ ప్రభావం విపరీతంగా పెరుగుతుందని ప్రజలు వాటి స్థానంలో జ్యూట్ బ్యాగులు వినియోగించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సాయి ప్రదీప్ రెడ్డి, అశోక్ కుమార్, విజయ్ కుమార్, వరదరాజులు, కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన సుస్మిత రామనాథన్



**నంద్యాల క్రైం, జూలై 15, (రిపబ్లిక్ న్యూస్):** ఏలూరు జిల్లా జగ్గారెడ్డిగూడెం ఏఎస్పీగా విధులు నిర్వహిస్తున్న సుస్మిత రామనాథన్ సాధారణ బదిలీలలో భాగంగా నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీగా నియామకం కావడం జరిగింది. నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ని జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం పుష్పగుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

# ఆస్పరిలో సీఎం పర్యటనకు ఏర్పాట్లు వేగవంతం

**జూలై 25న పీహెచ్‌సీలో 'సంజీవని' ప్రారంభం**

**అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ ఆదేశం**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 15)**రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 25వ తేదీన ఆలూరు నియోజకవర్గంలోని ఆస్పరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)లో ప్రతిష్ఠాత్మక 'సంజీవని' కార్యక్రమాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, సంజీవని కార్యక్రమ ప్రారంభోత్సవంతో పాటు సీఎం ఆస్పరి పీహెచ్‌సీని సందర్శించి, అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారని తెలిపారు. అనంతరం పార్టీ క్యాడర్ సమావేశంలో కూడా పాల్గొంటారని పేర్కొన్నారు. కార్యక్రమ విజయవంతానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించిన కలెక్టర్, పీహెచ్‌సీ సమీపంలో హెలిప్యాడ్, బహిరంగ సభా వేదికలను వెంటనే గుర్తించాలని పత్తికొండ ఆర్డీవో, డీఎంహెచ్‌వోలను ఆదేశించారు. ఎల్ఈడీ స్క్రీన్లు, గ్యాలరీలు, ఆహార పంపిణీ, భద్రత, రవాణా తదితర ఏర్పాట్లను శాఖల వారీగా అప్పగించిన బాధ్యతల ప్రకారం పూర్తి చేయాలని సూచించారు. హెలిప్యాడ్, రహదారులు, బారికేడింగ్, పార్కింగ్ ఏర్పాట్లను ఆర్ అండ్ బి శాఖ పూర్తి చేయాలని, తాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, ఇంటర్నెట్, పారిశుధ్యం, లైటింగ్, సౌండ్ సిస్టమ్, మొబైల్ టాయిలెట్లు, మెడికల్ క్యాంపులు, పీజీఆర్ఎస్ కౌంటర్ ఏర్పాట్లను సంబంధిత శాఖలు సమయానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. కాన్వాయ్ కోసం అవసరమైన వాహనాలను సిద్ధం చేయాలని డీటీసీకి సూచించారు. అదేవిధంగా పశుసంవర్ధక, పబ్లిక్ హెల్త్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి తదితర శాఖలు అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రదర్శన స్టాల్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రోటోకాల్ నిబంధనలకు అనుగుణంగా వీవీఐపీ, వీఐపీ అతిథులకు ప్రత్యేక సీటింగ్ ఏర్పాట్లు చేయడంతో పాటు భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేయాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో డీఆర్ఓ సి. వెంకటనారాయణమ్మ, ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వరరెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ సుధాకర్‌రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనురాధ, కర్నూలు ఆర్డీవో సందీప్‌కుమార్, డ్వామా పీడీ నరసింహారెడ్డి, డీఆర్‌డీఏ పీడీ రమణారెడ్డి, డీపీఓ భాస్కర్‌తో పాటు పత్తికొండ ఆర్డీవో ఓబులేసు, డీఎంహెచ్‌వో తదితర అధికారులు పాల్గొన్నారు.

# సెకండ్ క్లాస్ స్పెషల్ జ్యూడిషల్ మెజిస్ట్రేట్ల నియామకాలు రెండేళ్ల వ్యవధితో చేపట్టాలి

**న్యాయశాఖ మంత్రి ఫరూక్ కు విజ్ఞప్తి చేసిన సెకండ్ క్లాస్ స్పెషల్ జ్యూడిషల్ మెజిస్ట్రేట్లు**

**న్యాయవాదులకు రక్షణ చట్టం, ఆరోగ్య భీమా కల్పించాలని కోరిన ఐఎల్‌ఏ ప్రతినిధులు**



**అమరావతి, జులై 15( రిపబ్లిక్ న్యూస్) :**

రాష్ట్రంలో వివిధ న్యాయస్థానాల్లో స్పెషల్ జ్యూడీషియల్ మేజిస్ట్రేట్ల (సెకండ్ క్లాస్) నియామకాలను రెండేళ్ల కాల వ్యవధితో చేపట్టాలని రాష్ట్ర న్యాయ, మైనార్టీ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను పలువురు స్పెషల్ జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ లు కోరారు. బుధవారం వెలగపూడి సచివాలయంలోని మూడవ బ్లాక్ లో ఉన్న న్యాయ, మైనారిటీ మంత్రిత్వ శాఖ కార్యాలయంలో మంత్రి ఫరూక్ ను మేజిస్ట్రేట్ లు కలిశారు. ప్రస్తుతం ఒక ఏడాది వ్యవధితో జరుగుతున్న స్పెషల్ జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ ల నియామకాల వల్ల కలుగుతున్న ఇబ్బందుల గురించి వారు మంత్రికి వివరించారు. నియామకాలలో, కేసుల నిర్వహణలో జాప్యాన్ని నివారించాలనే ఉద్దేశ్యంతో స్పెషల్ జుడీషియల్ మేజిస్ట్రేట్ల నియమిత కాలాన్ని ప్రస్తుత ఒక సంవత్సరవ్యవధి నుండి రెండు సంవత్సరాలకు పెంచేందుకు వీలుగా గౌరవ ముఖ్యమంత్రి గారి చొరవతో అసెంబ్లీలో బిల్లు నంబర్ 18/2025 ని తీర్మానించి గౌరవ భారత రాష్ట్రపతి గారి ఆమోదం కోసం రిజర్వు చేయబడినదని త్వరలో ఈ బిల్లు అమలయ్యేలా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

**మంత్రి దృష్టికి న్యాయవాదుల సమస్యలు**

ఇండియన్ లాయర్స్ అసోసియేషన్(ఐఎల్ఏ )ప్రతినిధులు న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను కలిసి వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాక్టీస్ చేస్తున్న న్యాయవాదులందరికీ,వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులకు ఉచితంగా సమగ్ర ఆరోగ్య బీమా కవరేజీని అందించాలని, నగదు రహిత ఆరోగ్య బీమా కార్డులను అందించాలని కోరారు. అర్హులైన జూనియర్ న్యాయవాదులందరికీ, వారు నమోదు చేసుకున్న తేదీ నుండి ఐదు సంవత్సరాల కాలానికి నెలకు రూ. 10 వేలు ఆర్థిక సహాయం మంజూరు చేయాలని కోరారు. న్యాయవాదులు తమ వృత్తిపరమైన విధులను నిర్వర్తిస్తున్నప్పుడు, దాడులు, బెదిరింపులకు గురవుతున్నారని ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని కోరారు. న్యాయవాదులకు గృహ స్థలాల కేటాయింపు పై కూడా చర్యలు తీసుకోవాలని మంత్రి ఫరూక్ ను ఐఎల్ఏ ప్రతినిధులు కోరారు. అడ్వకేట్ ప్రొటెక్షన్ ఆక్ట్ రూపొందించే విషయంలో ఏపీ బార్ కౌన్సిల్ నుండి ప్రతిపాదనలు కోరడమైనదని, మిగతా విషయాలపై న్యాయశాఖ కార్యదర్శితో చర్చించి ప్రణాళిక బద్ధమైన చర్యలు తీసుకుంటామని న్యాయవాదులకు మంత్రి ఫరూక్ హామీ ఇచ్చారు

# అల్ట్రా హై డెన్సిటీ ప్లాంటేషన్‌తో జిల్లాను పచ్చని వనంగా తీర్చిదిద్దాలి

**విద్యాసంస్థల్లో పచ్చదనం పెంపే లక్ష్యంగా నెట్ జీరో హెల్తీ క్యాంపస్ కార్యక్రమం**

**పాఠశాలల రూపురేఖలు మార్చేలా పచ్చదనం విస్తరణకు సమిష్టి కృషి అవసరం**

**56 విద్యాసంస్థల్లో అల్ట్రా హై డెన్సిటీ ప్లాంటేషన్ అమలు**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల బ్యూరో,జూలై 15 (రిపబ్లిక్ న్యూస్):**

జిల్లాలో పచ్చదనం పెంపుదలకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి విద్యాసంస్థలను పర్యావరణహిత ప్రాంగణాలుగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా అధికారులను ఆదేశించారు. బుధవారం నంద్యాల పట్టణంలోని మానవ వనరుల అభివృద్ధి శిక్షణా కేంద్రంలో "నెట్ జీరో హెల్తీ క్యాంపస్ ఎకాలజీ అండ్ ప్లాంటేషన్" (అల్ట్రా హై డెన్సిటీ ప్లాంటేషన్) కార్యక్రమం అమలు, కార్యాచరణ ప్రణాళికపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన అల్ట్రా హై డెన్సిటీ ప్లాంటేషన్ కార్యక్రమం ద్వారా విద్యాసంస్థల్లో పచ్చదనాన్ని గణనీయంగా పెంచడంతో పాటు విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడమే ప్రధాన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావాలంటే అన్ని శాఖల అధికారులు, విద్యాసంస్థల యాజమాన్యాలు, వార్డెన్లు, ప్రధానోపాధ్యాయులు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనకాపల్లి జిల్లా పర్యటన సందర్భంగా ఒక పాఠశాలలో అల్ట్రా హై డెన్సిటీ ప్లాంటేషన్ ద్వారా నెలకొల్పిన పచ్చదనాన్ని పరిశీలించి ప్రశంసించారని, అదే నమూనాను రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని విద్యాసంస్థలను కూడా పచ్చని వాతావరణంతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దే దిశగా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ తెలిపారు. మొదటి విడతలో జిల్లాలోని సాంఘిక సంక్షేమ, బీసీ సంక్షేమ, గిరిజన సంక్షేమ విద్యాసంస్థలు, మోడల్ స్కూల్స్, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు (కేజీబీవీలు), మహాత్మా జ్యోతిబా పూలే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల విద్యాలయాలు సహా మొత్తం 56 విద్యాసంస్థల్లో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమం అమలుకు రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సంస్థ ప్రతినిధులు ఆయా విద్యాసంస్థలను సందర్శించి కార్యాచరణ చేపడతారని, వారికి అవసరమైన స్థలం, నీటి వసతి, సాంకేతిక సహకారం తదితర అంశాల్లో సంబంధిత అధికారులు, ప్రధానోపాధ్యాయులు, వార్డెన్లు పూర్తి సహకారం అందించాలని సూచించారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటి సంరక్షణకు కూడా ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి విద్యాసంస్థలో పచ్చదనం శాశ్వతంగా నిలిచేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యాసంస్థల్లో పచ్చదనం పెరగడం ద్వారా ఆహ్లాదకరమైన విద్యా వాతావరణం ఏర్పడటంతో




పాటు పర్యావరణ సమతుల్యతకు దోహదపడుతుందని, భవిష్యత్ తరాల్లో ప్రకృతి పరిరక్షణపై బాధ్యతాయుతమైన దృక్పథం పెంపొందుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ వర్క్‌షాప్‌లో డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ సూర్యనారాయణమూర్తి, సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా అధికారి శివారెడ్డి, డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్‌రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి లలితాబాయి, హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ కోఆర్డినేటర్ అంకిత, మోడల్ స్కూల్స్, కేజీబీవీల ప్రధానోపాధ్యాయులు, ఎస్సీ, బీసీ, గిరిజన సంక్షేమ శాఖల వార్డెన్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# లబ్ధిదారుల వివరాల అప్‌డేట్‌ను 100 శాతం పూర్తి చేయాలి

**పోస్ట్ మెట్రిక్ హాస్టల్ విద్యార్థులకు వెంటనే బ్యాంకు ఖాతాలు ప్రారంభించాలి**

**ఆధార్ ప్రత్యేక డ్రైవ్‌ను ముమ్మరం చేసి అర్హులందరికీ నమోదు పూర్తి చేయాలి**

**అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి ఫోటోలు తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలి**

**పాఠశాలల్లో పరిశుభ్రత, బోధన నాణ్యత, మధ్యాహ్న భోజనంపై నిరంతర పర్యవేక్షణ ఉండాలి**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**





**నంద్యాల బ్యూరో, జూలై 15 (రిపబ్లిక్ న్యూస్):**

జిల్లాలో ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంతో అమలు చేస్తున్న తల్లికి వందనం, ఓడిఎఫ్+, ఆధార్ ప్రత్యేక డ్రైవ్, పాఠశాలలు – హాస్టళ్ల తనిఖీలు, ప్రధానమంత్రి ఆదర్శ్ గ్రామ యోజన, వాట్సాప్ మిత్ర సేవలు తదితర కార్యక్రమాలను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్ నుండి ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, ఎంఈఓలు, జిల్లా అధికారులతో కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తల్లికి వందనం పథకానికి సంబంధించి జిల్లాలో మొత్తం 2,079 మంది లబ్ధిదారుల వివరాలను పూర్తిస్థాయిలో అప్‌డేట్ చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు 1,383 మంది వివరాలు మాత్రమే నమోదు చేసారన్నారు. ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంఈఓలు, స్వర్ణగ్రామ్ – స్వర్ణవార్డ్ బృందాలు సమన్వయంతో పనిచేసి మిగిలిన వివరాలను గురువారం సాయంత్రంలోపు 100 శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. పోర్టల్‌లో అందుబాటులో ఉన్న వివిధ ఆప్షన్లను సక్రమంగా వినియోగించి తల్లి–బిడ్డ ఆధార్, హౌస్‌హోల్డ్ మ్యాపింగ్ సమస్యలను పరిష్కరించాలని సూచించారు. పదో తరగతి వరకు చదివే విద్యార్థుల ప్రోత్సాహక నగదు తల్లుల ఖాతాల్లో, ఇంటర్మీడియట్ విద్యార్థులకు నేరుగా వారి ఖాతాల్లో జమ అవుతుందని తెలిపారు. పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లలోని 1,749 మంది విద్యార్థులకు ఇంకా బ్యాంకు ఖాతాలు ప్రారంభం కాకపోవడం గమనార్హమని, పోస్టాఫీసుల ద్వారా వీలైనంత త్వరగా ఖాతాలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెండింగ్ కేసులు అధికంగా ఉన్న మండలాలు, పట్టణ ప్రాంతాల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి గడువులోగా సమస్యలను పరిష్కరించాలని, ఇప్పటికే జీరో పెండింగ్ సాధించిన ప్రాంతాల తరహాలో మిగిలిన ప్రాంతాలు కూడా పనిచేయాలని సూచించారు. ప్రతి నెల ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, ఇతర అధికారులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఒకే సచివాలయాన్ని పదేపదే సందర్శించకుండా రొటేషన్ విధానంలో అన్ని సచివాలయాలను పరిశీలించాలని, తనిఖీల ఫోటోలను తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఆధార్ ప్రత్యేక డ్రైవ్‌ను సమర్థవంతంగా నిర్వహించి చిన్నారుల ఆధార్ నమోదు, బయోమెట్రిక్ అప్‌డేట్లను వేగవంతం చేయాలని, ఆధార్ లేని అర్హులందరికీ ఆధార్, రైస్ కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాల విద్యార్థుల ఆధార్ సమస్యలను ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంఈఓలు సమన్వయంతో పరిష్కరించాలని సూచించారు. వెల్ఫేర్ సెక్రటరీలు ప్రతి సోమవారం, గురువారం పాఠశాలలను సందర్శించి టాయిలెట్ల పరిశుభ్రత, మధ్యాహ్న భోజన నాణ్యత, విద్యార్థుల హాజరు, యాప్‌లో నమోదులు తప్పనిసరిగా పరిశీలించాలని తెలిపారు. ఎంఈఓలు, హెడ్‌మాస్టర్లు బోధన నాణ్యత, విద్యార్థుల అభ్యాస స్థాయిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, బడి బయట పిల్లల వివరాలపై వాస్తవ సమాచారమే నమోదు చేయాలని ఆదేశించారు. ప్రమాదకరంగా ఉన్న పాఠశాల భవనాల తొలగింపులో ఆలస్యం చేయరాదన్నారు. ఆశ్రమ పాఠశాలలు, రెసిడెన్షియల్ హాస్టళ్లలో తాగునీరు, పారిశుధ్యం, ఆహార నాణ్యత, వార్డెన్ల పనితీరును నిరంతరం పరిశీలించాలని సూచించారు. సచివాలయాల పనితీరుపై ప్రజల అభిప్రాయాలను సేకరించి, సిబ్బంది సమయపాలన, సేవల నాణ్యత, అవినీతి రహిత సేవలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఇంటింటి చెత్త సేకరణ, పెన్షన్ పంపిణీ పారదర్శకంగా జరుగుతున్నాయా లేదా క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఆదేశించారు. వాట్సాప్ మిత్ర ద్వారా అందుబాటులో ఉన్న ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలని, ప్రతి సచివాలయం రోజుకు కనీసం ఐదు సేవలను వాట్సాప్ ద్వారానే అందించాలని సూచించారు. ప్రతి స్వర్ణగ్రామ్, స్వర్ణవార్డు సచివాలయంలో క్యూ ఆర్ కోడ్ బోర్డులు ఏర్పాటు చేసి ప్రజల అభిప్రాయాలను సేకరించే విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని చెప్పారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే కౌశలం కార్యక్రమంపై అధికారులు పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని, పరీక్షల నిర్వహణలో డిజిటల్ అసిస్టెంట్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆదేశించారు. జిల్లాలో ఇంకా 258 గ్రామాల్లో ఎాణఖీ+ థర్డ్ పార్టీ వెరిఫికేషన్ పెండింగ్‌లో ఉందని, అధిక పెండింగ్ ఉన్న మండలాల్లో ప్రత్యేక కార్యాచరణ చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. జీరో పెండింగ్ సాధించిన మండలాల పనితీరును ఆదర్శంగా తీసుకుని మిగిలిన మండలాలు కూడా లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రధానమంత్రి ఆదర్శ్ గ్రామ యోజన (పీఎం ఏ జీ వై) ను కింద కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులను సకాలంలో వినియోగించి యుటిలైజేషన్ సర్టిఫికెట్లు పంపించాలని, లేనిపక్షంలో తదుపరి నిధుల విడుదలపై ప్రభావం పడుతుందని హెచ్చరించారు. ఈ పథకానికి సంబంధించిన పెండింగ్ వ్యయాలను అత్యవసరంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. లైబ్రరీ సెస్‌ను ప్రతి నెల నిర్దేశిత గడువులోగా స్వర్ణగ్రామ్ పోర్టల్ ద్వారా చెల్లించేలా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని సూచించారు. గ్రంథాలయ సంస్థల ఉద్యోగుల జీతాలు, పెన్షన్లు ఈ ఆదాయంపైనే ఆధారపడి ఉన్నందున ఈ అంశాన్ని నిర్లక్ష్యం చేయరాదన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com